ప్రజాశక్తి
బుధవారం 21 మే 2025
8 పేజీలు

ఎన్‌టిఆర్

కృష్ణా

విజయవాడ ధర్నాచౌక్‌లో జరిగిన నిరసన కార్యక్రమంలో వడ్డే శోభనాద్రీశ్వరరావు, కార్మిక, ప్రజా సంఘాల నాయకులు

పోరాటాలతోనే సమస్యలకు పరిష్కారం

కార్మికుల నిరసన కార్యక్రమాల్లో కార్మిక, ప్రజా సంఘాల నేతలు

పోరాటాలతోనే సమస్యలకు పరిష్కారం లభిస్తుందని పలు కార్మిక, ప్రజా సంఘాల నేతలు అన్నారు. దేశవ్యాప్త పిలుపులో భాగంగా మంగళవారం కార్మిక, ప్రజా సంఘాల ఆధ్వర్యాన ఎన్‌టిఆర్, కృష్ణాజిల్లాల్లో నిరసన ప్రదర్శనలు, ధర్నాలు నిర్వహించారు. ఈ నిరసన కార్యక్రమాల్లో వర్షాన్ని సైతం లెక్కచేయకుండా వందలాది మంది పాల్గొన్నారు. లేబర్ కోడ్‌లను రద్దు చేయాలని, స్కీం వర్కర్లను ఉద్యోగులుగా గుర్తించాలని, కాంటాక్ట్ కార్మికులను రెగ్యులర్ చేయాలని కోరుతూ నినాదాలు చేశారు. మధ్యాహ్నం భోజనం కార్మికులకు పెండింగ్ బిల్లులు, జీతాలు విడుదల చేయాలని, బిల్డింగ్ సంక్షేమ బోర్డును పటిష్టంగా అమలు చేయాలని తదితర సమస్యలు పరిష్కరించాలని నాయకులు కోరారు. ఈ సందర్భంగా నేతలు మాట్లాడుతూ కార్పొరేట్ కంపెనీలకు అనుకూలంగా కేంద్రం లేబర్ కోడ్‌లను తీసుకొచ్చిందన్నారు. కార్పొరేట్లు తమ దోపిడీని యధేచ్ఛగా కొనసాగించి కార్మికుల శ్రమను దోచుకునేందుకు ఇవి దోహదం చేస్తాయన్నారు. కార్మికులు పోరాడి సాధించుకున్న హక్కులు, చట్టాలు కనుమరుగుతాయన్నారు. కార్మికుల సంక్షేమం, ఉద్యోగ భద్రత కనుమరుగవుతాయన్నారు. పతి వత్తిడి పెరిగిపోతుందన్నారు. వేతనాల కూడా తగ్గిపోతాయన్నారు. యాజమాన్యానికి వ్యతిరేకంగా ప్రశ్నిస్తే, సమ్మె చేస్తే క్రిమినల్ కేసులు ఎదుర్కోవాల్సిన దుస్థితి ఏర్పడుతుందన్నారు. అందువల్ల లేబర్ కోడ్‌లను రద్దుచేసి, తిరిగి కార్మిక చట్టాలను పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. అనంతరం అధికారులకు వినతిపత్రాలు సమర్పించారు.

(వార్తలు లోపలి పేజీల్లో)

కంకిపాడులో జరిగిన ధర్నాలో మాట్లాడుతున్న ఎం.హరిబాబు

వైసిపి తిరువూరు నియోజకవర్గ ఇన్చార్జి నల్లగట్ల స్వామిదాసు ఇంటిని చుట్టుముట్టిన టిడిపి కార్యకర్తలు; ఎన్నిక ప్రక్రియను రద్దు చేస్తున్నట్లు ప్రకటించిన ప్రిసైడింగ్ అధికారిణి మాధురి (అంతర్‌చిత్రంలో)

చైర్మన్ ఎన్నిక ప్రక్రియ రద్దు

- వైసిపి కౌన్సిలర్లు, నేతలను అడ్డుకున్న టిడిపి శ్రేణులు
- మాజీ ఎంఎల్‌ఎ నల్లగట్ల స్వామి ఇల్లు ముట్టడి
- అవినాష్, అరుణ్‌కుమార్ వాహనాలను చుట్టుముట్టడంతో ఉద్రిక్తత

ప్రజాశక్తి - తిరువూరు, రెడ్డిగూడెం : ఎన్‌టిఆర్ జిల్లా తిరువూరు నగర పంచాయతీ చైర్మన్ ఎన్నిక నిర్వహణ ప్రక్రియను రద్దు చేసినట్లు ఎన్నికల ప్రిసైడింగ్ అధికారిణి, ఆర్డీఓ మాధురి ప్రకటించారు. సోమవారం, మంగళవారం ఎన్నిక నిర్వహించేందుకు సరిపడా సభ్యులు రాకపోవడంతో కోరం లేనందున ఎన్నికను రద్దు చేసినట్లు ఆమె ప్రకటించారు. తదుపరి ఎన్నికల కమిషనర్ ఉత్తర్వుల మేరకు నడుచుకుంటామని వెల్లడించారు. టిడిపికి చెందిన 8 మంది కౌన్సిలర్లు హాజరవ్వగా, వైసిపి కౌన్సిలర్లను రానివ్వకుండా టిడిపి నేతలు, కార్యకర్తలు నియోజకవర్గ స్థాయిలో ఎక్కడికక్కడ కార్యకర్తలు అడ్డుకున్నారు. చైర్మన్ ఎన్నిక నిర్వహించే సమయం ఉదయం 11 నుండి 12 గంటల వరకు వైసిపి సభ్యులు నగర పంచాయతీ కార్యాలయానికి రానివ్వకుండా చేసేదానిలో టిడిపి నేతలు, కార్యకర్తలు ఎవరికివారు పోటీపడి ప్రజా స్వామ్యాన్ని ఖూనీ చేశారనే విమర్శలను మూట

(మిగతా 2లో)

రెడ్డిగూడెం మండలం రేపూడి వద్ద వైసిపి జిల్లా అధ్యక్షుడు దేవినేని అవినాష్, ఎంఎల్‌సి మొండితోక అరుణ్‌కుమార్ వాహనాలను అడ్డుకుంటున్న టిడిపి శ్రేణులు

భారీ వర్షాలపై అప్రమత్తం : కలెక్టర్

ప్రజాశక్తి-విజయవాడ : రాష్ట్రంలో భారీ వర్షాలు కురిసే అవకాశముందన్న వాతావరణ శాఖ, ఏపీ విపత్తుల నిర్వహణ సంస్థ హెచ్చరికల నేపథ్యంలో జిల్లాలో రెవెన్యూ, విద్యుత్, పంచాయతీరాజ్, మునిసిపల్, వ్యవసాయ తదితర శాఖల అధికారులను అప్రమత్తం చేసినట్లు జిల్లా కలెక్టర్ డాక్టర్ జి.లక్ష్మీశ మంగళవారం ఓ ప్రకటనలో తెలిపారు. కలెక్టరేట్‌లో ప్రత్యేకంగా 9154 970 454 నంబరుతో కమాండ్ కంట్రోల్ కేంద్రం (సీసీసీ) ఏర్పాటు చేశామని, ప్రజలు తమకు ఎలాంటి ఇబ్బంది కలిగినా ఈ నంబరులో సంప్రదించి, సమాచారమివ్వాలని సూచించారు. తాగునీరు కలుషితం కాకుండా, సరఫరాలో ఆటంకం లేకుండా పంచాయతీరాజ్, మునిసిపల్ అధికారులు, సిబ్బంది క్షేత్రస్థాయిలో అందుబాటులో ఉండి, నిరంతరం పరిస్థితిని సమీక్షించాలన్నారు. ట్రాఫిక్‌కు అంతరాయం లేకుండా, రోడ్లపై నిలిచిన నీటిని ఎప్పటికప్పుడు బయటకు పంపేందుకు అవసరమైన సిబ్బంది, ఇంజిన్లను సిద్ధం చేసినట్లు తెలిపారు. ఒకవేళ ఎక్కడైనా చెట్లు కూలితే వెంటనే తొలగించేలా ఆదేశాలిచ్చామన్నారు. ప్రజలు కూడా అప్రమత్తంగా ఉండాలని.. చెట్ల కింద నిలుచోవడం వంటివి చేయొద్దని, వాహనాలను భద్రమైన ప్రదేశాల్లో పార్కింగ్ చేసుకోవాలని, వర్షాలు పడే సమయంలో అవసరమైతే తప్ప బయటకు వెళ్లొద్దని సూచించారు. క్షేత్రస్థాయిలో ఎలాంటి సహాయక చర్యలు అవసరమైనా చేపట్టేందుకు అధికారులు, సిబ్బంది సిద్ధంగా ఉన్నట్లు వివరించారు. వ్యవసాయ, అనుబంధ రంగాల జిల్లాస్థాయి అధికారులు క్షేత్రస్థాయి అధికారులతో సమన్వయం చేసుకుంటూ పంటల రక్షణకు సంబంధించి తగు సూచనలు చేయాలన్నారు. ఒకవేళ విద్యుత్ స్తంభాలు నేలకొరిగితే వెంటనే పునరుద్ధరించి, సరఫరాకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ లక్ష్మీశ ఆదేశించారు.

విధుల నుండి ఇద్దరు ఉపాధి సిబ్బంది తొలగింపు

ప్రజాశక్తి - మచిలీపట్నం రూరల్ : అవకతవకలకు పాల్పడి విధుల నిర్వహణలో నిర్లక్ష్యం వహించిన ఇద్దరు ఉపాధి హామీ సిబ్బందిని అధికారులు తొలగించారు. మచిలీపట్నం మండలం ఎస్ఎన్ గొల్లపాలెం ఫీల్డ్ అసిస్టెంట్ కె సురేష్, గూడూరు మండల టెక్నికల్ అసిస్టెంట్ కె రామాంజనేయులును విధుల నుండి తొలగిస్తూ గ్రామీణాభివృద్ధి శాఖ జిల్లా నీటి యాజమాన్య సంస్థ కృష్ణాజిల్లా సంచాలకులు ఎస్.వి.శివ ప్రసాద్ యాదవ్ ఉత్తర్వులు జారీ చేశారు. సురేష్ ఉపాధి పనికి హాజరుకాని వారికి కూడా మస్టర్లు వేసి పేమెంట్ చేయడం, అవకతవకలకు పాల్పడడమే క కాకుండా విధుల నిర్వహణలో అలసత్వం, నిర్లక్ష్యం వహించినందుకు తాత్కాలికంగా తొలగిస్తున్నట్లు ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. అలాగే రామాంజనేయులుపై వచ్చిన అభియోగాలను కంకిపాడు క్లస్టర్ అసిస్టెంట్ ప్రాజెక్ట్ డైరెక్టర్ విచారించి నివేదిక సమర్పించారు. ఆయనపై అభియోగాలు రుజువు కావడంతో విధుల నుండి పూర్తిగా తొలగిస్తున్నట్లు పేర్కొన్నారు.

విజయవాడలో కార్మిక సంఘాల ధర్నా

ప్రజాశక్తి - విజయవాడ: కార్మికులకు శాపంగా మారిన లేబర్ కోడ్లను రద్దు చేయాలని కేంద్ర కార్మిక సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. దేశవ్యాప్త పిలుపులో భాగంగా మంగళవారం కార్మిక సంఘాల ఆధ్వర్యాన విజయవాడ ధర్నాచౌక్‌లో నిరసన, ధర్నా జరిగింది. వందలాది మంది ఆశా వర్కర్లు విధులను సైతం బహిష్కరించి, వర్షాలు సైతం లెక్కచేయకుండా ధర్నాలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఎపి రైతు సంఘాల సమన్వయ సమితి రాష్ట్ర కన్వీనర్, మాజీమంత్రి వడ్డే శోభనాదీశ్వరరావు మాట్లాడుతూ కార్పొరేట్ కంపెనీలకు అనుకూలంగా కేంద్రం లేబర్ కోడ్‌లను తీసుకొచ్చిందన్నారు. కార్పొరేట్లు తమ దోపిడీని యథేచ్ఛగా కొనసాగించి కార్మికుల శ్రమను దోచుకునేందుకు ఇవి దోహదం చేస్తాయన్నారు. కార్మికులు పోరాడి సాధించుకున్న హక్కులు, చట్టాలు కనుమరుగుతాయన్నారు. కార్మికుల సంక్షేమం, ఉద్యోగ భద్రత కనుమరుగవుతాయన్నారు. పని వత్తిడి పెరిగిపోతుందన్నారు. వేతనాల కూడా తగ్గిపోతాయన్నారు. యాజమాన్యానికి వ్యతిరేకంగా ప్రశ్నిస్తే, సమ్మె చేస్తే క్రిమినల్ కేసులు ఎదుర్కోవాల్సిన దుస్థితి ఏర్పడుతుందన్నారు. అందువల్ల లేబర్ కోడ్‌లను రద్దుచేసి, తిరిగి కార్మిక చట్టాలను పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. జూలై 9 సమ్మెకు కార్మికవర్గ సన్నద్ధం కావాలని పిలుపునిచ్చారు. కార్మిక, ప్రజా సంఘాల రాష్ట్ర, జిల్లా, నగర నాయకులు వి.ఎల్.నరసింహులు, ఏ.వెంకటేశ్వరరావు, ఏ.కమల, వెంకటసుబ్బయ్య, కెఆర్ ఆంజనేయులు, సుధీర్, ఉదయ్ కుమార్, ఎం.రామకృష్ణ, శంకర్, మరీదు ప్రసాద్ బాబు, రావుల వెంకయ్య, వై.కేశవరావు, డి.హరినాథ్ మాట్లాడారు. కె.దుర్గారావు, మూలి సాంబశివరావు అధ్యక్షత జరిగిన ఈ కార్యక్రమంలో ఆయా సంఘాల నాయకులు పగడాల ఆంజనేయులు, ఎం.శ్రీనివాస్, ఇవి.నారాయణ, వివి రాజు, వై.సుబ్బారావు, రమణ, కృష్ణ, శ్రీలక్ష్మి, దుర్గ లక్ష్మీ, హసీశ కుమారి, టి.గజలక్ష్మి, సాయికుమార్, జి.ఈశ్వరయ్య, పి.జమలయ్య, వెలగపూడి ఆజాద్, నార్ల వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

త్వరలో విజయవాడ-బెంగళూరు మధ్య వందేభారత్

ప్రజాశక్తి - వన్‌టౌన్ : విజయవాడ-బెంగళూరు మధ్య వందేభారత్ ఎక్స్‌ప్రెస్ నడిపేందుకు ప్రతిపాదనలు సిద్ధమయ్యాయి. ప్రయాణ సమయం తొమ్మిది గంటలుగా రైల్వే శాఖ ప్రాథమికంగా నిర్ణయించింది. ఇది కార్యరూపం దాలిస్తే దాదాపు మూడు గంటల ప్రయాణ సమయం ఆదా కానుంది. ఈ రైలు బెంగళూరు వెళ్లేవారితోపాటు తిరుపతి వెళ్లే భక్తులకూ ఉపయోగపడనుంది. మొత్తం 8 బోగీల్లో 7 ఏసీ చైర్‌కార్, ఒకటి ఎగ్జిక్యూటివ్ చైర్‌కార్ ఉంటాయి. మంగళవారం మినహా వారానికి ఆరు రోజులు నడిచే ఈ రైలు (20711) విజయవాడలో ఉదయం 5.15 గంటలకు బయలుదేరి తెనాలి 5.39, ఒంగోలు 6.28, నెల్లూరు 7.43, తిరుపతి 9.45, చిత్తూరు 10.27, కాట్పాడి 11.13, కృష్ణరాజపురం 13.38, ఎస్ఎంవీటీ బెంగళూరు 14.15 గంటలకు చేరుతుంది. తిరుగు ప్రయాణంలో అదే రోజు ఈ రైలు (20712) బెంగళూరులో 14.45 గంటలకు ప్రారంభమై కృష్ణరాజపురం 14.58, కాట్పాడి 17.23, చిత్తూరు 17.49, తిరుపతి 18.55, నెల్లూరు 20.18, ఒంగోలు 21.29, తెనాలి 22.42, విజయవాడ 23.45 గంటలకు వస్తుంది. ప్రస్తుతం విజయవాడ నుంచి బెంగళూరు వెళ్లే వారికి వారానికి 3 రోజులు నడిచే మచిలీపట్నం నుంచి యశ్వంతపూర్ వెళ్లే కొండవీడు ఎక్స్‌ప్రెస్ మాత్రమే అందుబాటులో ఉంది.

ప్రిన్సిపాల్‌పై ఉపాధ్యాయిని యాసిడ్ దాడి

ప్రజాశక్తి - ఇబ్రహీంపట్నం : ఎన్‌టిఆర్ జిల్లా ఇబ్రహీంపట్నం మండలం గుంటుపల్లిలోని ఓ ప్రైవేట్ పాఠశాల ప్రిన్సిపాల్‌పై ఓ ఉపాధ్యాయిని యాసిడ్ దాడికి పాల్పడిన సంఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. పోలీసుల కథనం ప్రకారం... ఇబ్రహీంపట్నానికి చెందిన ప్రియదర్శిని గుంటుపల్లి ప్రైవేట్ స్కూల్‌లో ఒకటో తరగతి ఉపాధ్యాయినిగా పనిచేస్తోంది. ఆమె తరచూ విద్యార్థులను కొడుతున్నట్లు ప్రిన్సిపాల్ విజయ ప్రకాష్‌కు ఫిర్యాదులు అందాయి. దీంతో ప్రిన్సిపాల్ ఇటీవల ఆమెను విధుల నుంచి తొలగించారు. దీనిపై సోమవారం స్కూల్‌కు వచ్చిన ప్రియదర్శిని ప్రిన్సిపాల్ విజయ ప్రకాష్‌ను ప్రశ్నించి యాసిడ్‌తో దాడికి పాల్పడింది. గాయపడిన ప్రిన్సిపాల్‌ను చికిత్స నిమిత్తం గొల్లపూడిలోని ఓ ప్రైవేటు ఆస్పత్రికి తరలించారు. ఇబ్రహీంపట్నం పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

భవనాలకు మరమ్మతులు చేయించాలి

ప్రజాశక్తి-విజయవాడ : నగరపాలక సంస్థ ఎస్టేట్ విభాగం అధికారులతో నగర కమిషనర్ ధ్యానచంద్ర మంగళవారం సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ఎస్టేట్ విభాగంలోని వివిఎంసి ఆస్తులైన కర్మల భవనాలు, స్వర్గపురి, కమ్యూనిటీ హాల్స్, కళ్యాణ మండపాలపై నివేదిక అందజేయాలని ఆదేశించారు. ఈ సమావేశంలో చీఫ్ ఇంజినీర్ ఆర్ శ్రీనాథ్ రెడ్డి, ఇన్‌ఛార్జి ఎస్టేట్ ఆఫీసర్, జాయింట్ డైరెక్టర్ అమత్ డాక్టర్ లత, జోనల్ కమిషనర్ ప్రభుదాస్ సూపరింటెంట్ ఇంజినీర్ వర్క్స్ పి. సత్యనారాయణ, ఎస్టేట్ సిబ్బంది పాల్గొన్నారు.

ఎస్ఎన్‌పురం పిఎస్ భవనాన్ని పరిశీలించిన సిపి

ప్రజాశక్తి-విజయవాడ : నూతనంగా అధునాతన సౌకర్యాలతో నిర్మించిన సత్యనారాయణపురం పోలీసు స్టేషన్ భవనాన్ని మంగళవారం నగర పోలీసు కమిషనర్ ఎస్.వి.రాజ శేఖర బాబు, ఇతర పోలీసు అధికారులతో కలిసి మంగళవారం పరిశీలించారు. అధికారులకు పలు సూచనలు సలహాలను అందించారు. త్వరలో దీనిని ప్రారంభించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో నార్త్ ఏసిపి కె.స్రవంతి రాయ్ , సత్యనారాయణపురం ఇన్స్పెక్టర్ లక్ష్మినారాయణ పాల్గొన్నారు.



రెడ్డిగూడెం పిఎస్‌లో అవినాష్, అరుణ్‌కుమార్, నల్లగట్ల, వెంకటరెడ్డి

చైర్మన్ ఎన్నిక ప్రక్రియ రద్దు

(మొదటి పేజీ తరువాయి)

కట్టుకున్నారు. సోమవారం నగర పంచాయతీ కార్యాలయానికి సమీపంలోని ఏర్పాటు చేసిన భారీకేడ్లను, పోలీసులను ఎంఎల్‌ఎతో సహ టిడిపి కార్యకర్తలు నెట్టేసి లోపలికి ప్రవేశించారు. దీంతో పోలీసులు మంగళవారం గట్టి బందోబస్తు ఏర్పాటు చేసి 144 సెక్షన్ విధించారు. ఈసారి టిడిపి కార్యకర్తలు భారీకేడ్ల వద్దకు రాకుండా రూటు మార్చుకుని వైసిపి నియోజకవర్గ ఇన్చార్జి నల్లగట్ల స్వామిదాస్ ఇంటిని చుట్టుముట్టారు. ఆయన ఇంట్లో వైసిపి కౌన్సిలర్లు ఉన్నారనుకుని ఉదయం 9 నుండి 12 గంటల వరకు చుట్టుముట్టారు. పోలీసులు మాత్రం వారిని లోపలికి వెళ్లనీయ కుండా గేటు వద్ద ఉన్నారు తప్ప అక్కడి నుంచి వారిని పంపడానికి ప్రయత్నించలేదు. వైసిపి శ్రేణులు కూడా అక్కడ చేరుకున్నా ఏమీ చేయలేని పరిస్థితిలో ఉండిపోయారు. మరోపక్క విజయవాడ నుంచి ప్రత్యేక వాహనంలో వస్తున్న వైసిపి కౌన్సిలర్లను, వైసిపి ఎన్‌టిఆర్ జిల్లా అధ్యక్షుడు దేవినేని అవినాష్, ఎంఎల్‌సి మొండితోక అరుణ్‌కుమార్ వాహనాలను అడ్డుకునేందుకు జాతీయ రహదారిపై బాడవ టోల్గేట్ వద్ద భారీగా మోహరించారు. దీంతో వారు వేరే మార్గం ద్వారా వస్తుండగా అవినాష్, అరుణ్‌కుమార్‌లను రెడ్డిగూడెం మండలం రేపూడి వద్ద ఎఎంసి మాజీ చైర్మన్ అలవాల రమేష్‌రెడ్డి నేతృత్వంలో టిడిపి కార్యకర్తలు అడ్డుకున్నారు. అవినాష్ విజయవాడ నుండి రౌడీమూకలను తీసుకొచ్చి తిరువూరు నగర పంచాయతీ కార్యాలయం వద్ద దౌర్జన్యం చేయడానికి చూస్తున్నారంటూ ఆయన వాహనాన్ని చుట్టుముట్టారు. దీంతో వైసిపి కౌన్సిలర్లు తిరువూరు నగర పంచాయతీ కార్యాలయంలో జరిగే చైర్మన్ ఎన్నికకు వెళ్లలేక వెనుదిరిగారు. సమయానికి కోరం లేకపోవడంతో ఎన్నికల అధికారి ఎన్నిక నిర్వహణను రద్దు చేస్తున్నట్లు ప్రకటించారు.

రెడ్డిగూడెం పిఎస్‌కు అవినాష్, అరుణ్‌కుమార్ తరలింపు

రెడ్డిగూడెం మండలం రేపూడి వద్ద వైసిపి జిల్లా అధ్యక్షుడు దేవినేని అవినాష్, ఎంఎల్‌సి మొండితోక అరుణ్‌కుమార్‌లను టిడిపి శ్రేణులు అడ్డుకోవడంతో అక్కడ ఉద్రిక్తత నెలకొంది. దీంతో పోలీసులు అవినాష్, అరుణ్ కుమార్‌తోపాటు మరికొంతమంది వైసిపి కార్యకర్తలను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. అనంతరం రెడ్డిగూడెం పోలీస్ స్టేషన్‌కు తీసుకెళ్లారు. విషయం తెలుసుకున్న ఆ పార్టీ తిరువూరు నియోజకవర్గ ఇన్చార్జి నల్లగట్ల స్వామిదాస్, కార్యకర్తలు రెడ్డిగూడెం స్టేషన్‌కు వెళ్లారు. చైర్మన్ ఎన్నిక సమయంలో అయిన తర్వాత విడుదల చేశారు.

వైసిపి కౌన్సిలర్లకు భద్రత కల్పించండి : హైకోర్టు ఆదేశం

వైసిపి కౌన్సిలర్లకు భద్రత కల్పించాలని హైకోర్టు ఆదేశించింది. తిరువూరు మున్సిపల్ ఎన్నిక వ్యవహారంపై వైసిపి నేతలు మంగళవారం హైకోర్టులో హౌస్‌మోషన్ పిటిషన్ దాఖలు చేశారు. తమ కౌన్సిలర్లకు భద్రత కల్పించాలని కోరారు. దీనిపై హైకోర్టు విచారణ చేపట్టింది. ఎన్నికల కమిషన్ ఆదేశాలను పోలీసులు పాటించడంలేదని వైసిపి తరుపు న్యాయవాదులు కోర్టుకు తెలిపారు. ఇరుపక్షాల వాదనలు విన్న కోర్టు అరగంటలో డిసిపి స్థాయి అధికారి నేతృత్వంలో వైసిపి కౌన్సిలర్లకు భద్రత కల్పించాలని ఆదేశించింది. తక్షణమే ప్రశాంతంగా ఎన్నిక నిర్వహణకు చర్యలు చేపట్టాలని ఆదేశించింది.

పోలీసుల రక్షణలో ఇళ్లకు వెళ్లిన వైసిపి కౌన్సిలర్లు

హైకోర్టు ఆదేశాలతో భారీ బందోబస్తు నడుమ డిసిపి మహేశ్వరరాజు ఆధ్వర్యంలో వైసిపి కౌన్సిలర్లను మంగళవారం రాత్రి పోలీసులు తిరువూరు తీసుకొచ్చారు. ప్రత్యేక వాహనంలో తీసుకొచ్చిన వీరిని అదే వాహనంలో వారి వారి ఇళ్ల వద్ద దింపారు. ఒక్కో కౌన్సిలర్ ఇంటి వద్ద ఒక్కో గన్‌మన్‌ను ఉంచారు. తదుపరి చైర్మన్ ఎన్నిక జరిగేంత వరకూ వారికి ఈరక్షణ ఉంటుందని పోలీసులు వెల్లడించారు.

కౌన్సిలర్లను వైసిపి నేతలు కిడ్నాప్ చేశారు : ఎంఎల్‌ఎ కొలికపూడి

వైసిపి కౌన్సిలర్లను ఎన్నికకు రానివ్వకుండా వారిని వైసిపి నేతలు కిడ్నాప్ చేశారని ఎంఎల్‌ఎ కొలికపూడి శ్రీనివాసరావు ఆరోపించారు. ముగ్గురు కౌన్సిలర్లను స్వామిదాస్ కిడ్నాప్ చేశారని వారి తల్లిదండ్రులు పోలీస్‌స్టేషన్లో ఫిర్యాదు చేశారని చెప్పారు. తమకు ఓటు వేస్తారనే భయంతోనే ఇలా వ్యవహరించారని పేర్కొన్నారు.

పోలీసుల సమక్షంలోనే టిడిపి దాడి : అవినాష్

స్టేషన్ నుంచి విడుదలైన అనంతరం దేవినేని అవినాష్ మీడియాతో మాట్లాడుతూ విజయవాడ ఎంపి కేశినేని శివనాథ్ (చిన్ని) కొంతమంది రౌడీలను పంపి తమపై దాడి చేయించారని ఆరోపించారు. తమ వాహనాలపై దాడులు చేయించి హత్యాయత్నం చేశారన్నారు. అక్కడే ఉన్న పోలీసులు ప్రేక్షకుల్లా చూస్తున్నారే తప్ప అడ్డుకునేందుకు ప్రయత్నించలేదని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో అధికారాన్ని అడ్డుపెట్టుకుని తమ కౌన్సిలర్లను ప్రలోభాలకు గురిచేసి, భయపెట్టి అడ్డదారిలో చైర్మన్ పీఠాన్ని దక్కించుకోవాలని చూస్తున్నారని విమర్శించారు. రెడ్‌బుక్ రాజ్యాంగాన్ని పోలీసులు అమలు చేస్తున్నారన్నారు. దీనిపై చట్ట ప్రకారం పోరాడతామన్నారు.

కొలికపూడి రౌడీలా వ్యవహరించారు : నల్లగట్ల

రాష్ట్ర మొత్తం వెతికినా ఎంఎల్‌ఎ కొలికపూడి శ్రీనివాసరావు లాంటి రౌడీ ఎంఎల్‌ఎ ఇంకెక్కడా ఉండరని వైసిపి తిరువూరు నియోజకవర్గ ఇన్చార్జి, మాజీ ఎంఎల్‌ఎ నల్లగట్ల స్వామిదాస్ అన్నారు. మహిళలపై దౌర్జన్యం చేయటం, రౌడీయిజం చేయటం ఆయనకు తెలిసినంతగా ఎవరికీ తెలియదన్నారు. తమ కౌన్సిలర్లపై, తమపై దౌర్జన్యం చేశారని, ప్రజాస్వామ్యబద్ధంగా జరగాల్సిన చైర్మన్ ఎన్నికను జరగనీయకుండా టిడిపి కార్యకర్తలతో కలిసి దౌర్జన్యం, దాడులు చేయించి ప్రజాస్వామ్య విలువలకు తూట్లు పొడిచారని విమర్శించారు. సంఖ్యాబలం ఏమాత్రం బలంలేని ఎంఎల్‌ఎ తమ కౌన్సిలర్లలో కొంతమందిని సంతలో పశువుల్లాగా కొనుగులు చేసి చైర్మన్ పీఠాన్ని దక్కించుకునేందుకు అడ్డదారులు తొక్కుతున్నారని మండిపడ్డారు. అవినాష్, నల్లగట్ల వెంట వైసిపి మండల అధ్యక్షుడు కుప్పిరెడ్డి వెంకటరెడ్డి, వైస్ ఎంపిపి చాట్ల రాబర్ట్, నియోజకవర్గ రైతు విభాగ అధ్యక్షుడు ఉయ్యూరు సత్యనారాయణరెడ్డి, పిఎసిఎస్ మాజీ అధ్యక్షులు గుడిసె ప్రభాకర రెడ్డి ఉన్నారు.

ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేయొద్దు : సిపిఎం

తిరువూరు నగర పంచాయతీ చైర్మన్ ఎన్నికకు కౌన్సిలర్లు రాకుండా టిడిపి అడ్డుకోవడం తగదని, ఇది ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేయడమే అవుతుందని సిపిఎం ఎన్‌టిఆర్ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు మేకల నాగేంద్ర ప్రసాద్, సీనియర్ నాయకులు సానికొమ్ము నాగేశ్వరరెడ్డి పేర్కొన్నారు. తిరువూరులో వారు మంగళవారం మీడియాతో మాట్లాడుతూ ప్రజాస్వామ్యయుతంగా జరగాల్సిన చైర్మన్ ఎన్నికలో కౌన్సిలర్లను పాల్గొనకుండా అడ్డుకోవడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నట్లు చెప్పారు. తిరువూరులో ఏనాడు ఇటువంటి ఘటనలు చోటుచేసుకోలేదని పేర్కొన్నారు. ఓటు వేయటానికి వచ్చిన కౌన్సిలర్లకు రక్షణ కల్పించాల్సిన ఎన్నికల అధికారులు, పోలీసులు ప్రేక్షకపాత్ర వహించడం శోచనీయమని ఆవేదన వ్యక్తం చేశారు.

అప్రజాస్వామికం : కాంగ్రెస్

చైర్మన్ ఎన్నిక జరగనీయకుండా టిడిపి శ్రేణులు, నాయకులు వ్యవహరించిన తీరు అప్రజాస్వామికమని కాంగ్రెస్ నాయకులు పల్లెపాటి శ్రీనివాసరావు, బొద్దు ప్రకాశరావు పేర్కొన్నారు. ప్రజాస్వామ్యబద్ధంగా నిర్వహించాల్సిన ఎన్నికకు రాకుండా వైసిపి కౌన్సిలర్లను అడ్డుకోవటం సిగ్గుచేటన్నారు. నగర పంచాయతీ చుట్టుపక్కల పోలీస్ పహారా ఉన్నప్పటికీ ప్రేక్షకపాత్ర వహించడం శోచనీయమని పేర్కొన్నారు.

బస్సులో బయలుదేరినా ఉద్రిక్తతల నేపథ్యంలో ఎన్నిక సమయానికి వెళ్లలేకపోయిన వైసిపి కౌన్సిలర్లు

టంగుటూరి, కాసు వర్ధంతి

విజయవాడ : ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధులు, ఆంధ్ర రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రులు టంగుటూరి ప్రకాశం పంతులు, కాసు బ్రహ్మానంద రెడ్డి వర్ధంతి కార్యక్రమాలను మంగళవారం రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ కార్యాలయం ఆంధ్రరత్న భవన్లో నిర్వహించారు.

CHANGE OF NAME

I, SHAHANA W/o. AZHARUDDIN DAMDA ABU (old name) Door.No.32-26-81, Opposite Union Bank, Eluru Road, Machavaram, Vijayawada, NTR District, Andhra Pradesh-520004. My Name has been changed to SHAHANA ARMAR W/o. AZHARUDDIN DAMDA ABU (New name). Hereafter my name is known as SHAHANA ARMAR W/o. AZHARUDDIN DAMDA ABU.

CHANGE OF NAME

I, AZHARUDDIN S/o. AMEER HAMZA DAMDA ABU (old name) Door.No.32-26-81, Opposite Union Bank, Eluru Road, Machavaram, Vijayawada, NTR District, Andhra Pradesh-520004. My Name has been changed to AZHARUDDIN DAMDA ABU W/o. S/o. AMEER HAMZA DAMDA ABU (New name). Hereafter my name is known as AZHARUDDIN DAMDA ABU W/o. S/o. AMEER HAMZA DAMDA ABU.

బహిరంగ ప్రకటన

విజయవాడ రూరల్ మండలం, రామవరప్పాడు గ్రామం SLV గ్రీన్ మెడోస్ నివాసస్థులైన నా క్లయింట్ C.R. అవినాష్ గారి భార్య, డా॥ C. కామేశ్వరి గారిచే సంజాయిషీ పొంది యావన్మందికీ ప్రకటించుచున్నది ఏమనగా :

నా క్లయింట్ అయిన డా॥ C. కామేశ్వరి గారు, ది. 10-5-2025 సాయంత్రం సుమారు గం॥ 5-30 ని॥ల సమయం నందు తమ ఇంటి వద్ద కల ఫోటోస్టాట్ షాపు నందు ఇంటికి ద్విచక్ర మోటారు వాహనంపై వెళుతుండగా, వారికి సంబంధించి ఆంధ్రప్రదేశ్ డెంటల్ కౌన్సిల్ వారు ది. 20-11-2010వ తేదీన జారీ చేసిన No. A-0966 రిజిస్ట్రేషన్ నెంబర్ గల ధృవపత్రం (Registration Certificate) పోయినది. నా క్లయింట్ సదరు సర్టిఫికేటును ఎంత శ్రమకోర్చి వెతికినను ప్రయోజనం లేకుండెను. కనుక ఏ వ్యక్తికైనా సదరు రిజిస్ట్రేషన్ సర్టిఫికేట్ దొరికిన సందర్భంలో ఈ చిరునామాలో అందజేయ మనవి.

ఇట్లు
V.N.S.L. Sasidhar V
Advocate,
D.No.3-6/1, 1st Lane, S.S.S. Colony,
Gollapudi, Vijayawada Rural- 521225.

ప్రజలకు సంతృప్తినిచ్చేలా అధికారులు పని చేయాలి

ఇన్చార్జి కలెక్టర్ గీతాంజలి శర్మ

సమావేశంలో పాల్గొన్న గీతాంజలి శర్మ

ప్రజాశక్తి-కలెక్టరేట్ (కృష్ణా): జిల్లాలో చాలా ప్రభుత్వ శాఖల్లో పనితీరు సరిగ్గా లేదని ఇకనైనా పనితీరు మార్చుకుని ప్రజల్లో సంతృప్తి స్థాయిని మరింత పెంచేందుకు తగిన చర్యలు తీసుకోవాలని జిల్లా ఇన్చార్జి కలెక్టర్ గీతాంజలి శర్మ సూచించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి కార్యాలయ చీఫ్ గ్రీవెన్స్ అధికారి (సిజిఓ) చిన్నారావు మంగళవారం ముఖ్యమంత్రి కార్యాలయం నుండి జిల్లాలోని వివిధ ప్రభుత్వ శాఖల జిల్లా అధికారులు, డివిజన్, మండల స్థాయి అధికారులతో ప్రజా సమస్యల పరిష్కార వేదిక, అర్జీల పరిష్కారం, ప్రజల్లో సంతృప్తి స్థాయి తదితర అంశాలపై జూమ్ ద్వారా శిక్షణతో పాటు సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సిజిఓ మాట్లాడుతూ గతంలో కృష్ణాజిల్లా ప్రజా సమస్యల పరిష్కారంలో పనితీరు బాగుండేదని ప్రస్తుతం బాగా వెనుకబడిందన్నారు. ఉంగుటూరు, గూడూరు మండలాల్లో ప్రజల సంతృప్తి స్థాయి చాలా బాగుందని సంబంధిత తహసీల్దారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. జిల్లా ఇన్చార్జి కలెక్టర్ గీతాంజలి శర్మ మాట్లాడుతూ ప్రతి ప్రభుత్వ శాఖలో ఉన్నతాధికారులు వారికి సంబంధించిన అర్జీలు ఎలా పరిష్కరిస్తున్నారో సరిగా ఆడిట్ చేయకపోవడం వల్లే ప్రజల్లో సంతృప్తి స్థాయి తగ్గడానికి కారణమన్నారు. తోట్లవల్లూరు, అవనిగడ్డ, నాగాయలంక, పెనమలూరు, నందివాడ తదితర మండలాల్లో ప్రభుత్వ పాలన పట్ల ప్రజల్లో అసంతృప్తి స్థాయి ఎక్కువగా ఉందన్నారు. అక్కడ మండల ప్రత్యేక అధికారులు చొరవ తీసుకోవాలన్నారు. ఇకనైనా ప్రజా సమస్యల పట్ల వెంటనే స్పందించి వారితో సానుకూలంగా మాట్లాడి అర్జీల పరిష్కారానికి కృషి చేయాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారి కే చంద్రశేఖరరావు, డీఎస్ఓ పార్వతి, ఐసిడిఎస్ పీడీ ఎంఎన్ వాణి, జడ్పీ డిప్యూటీ సీఈవో ఆనందకుమార్, పౌర సరఫరాల సంస్థ డిఎం శిరీష, పంచాయతీరాజ్ ఎస్ఈ రమణరావు, జిల్లా మత్స్యశాఖ అధికారి నాగరాజా, డిఆర్‌డిఎ పీడీ హరిహరనాథ్; ఆర్డబ్ల్యూఎస్ ఈఈ నటరాజు, మునిసిపల్ కమిషనర్ బాపిరాజు, డీఈవో రామారావు, ఆర్టిఓ శ్రీనివాసరావు, జిల్లా ఉపాధి కల్పనాధికారి విక్టర్‌బాబు పాల్గొన్నారు.

మోపిదేవి ఆలయంలో మంత్రి కొల్లు

ప్రజాశక్తి-మోపిదేవి: శ్రీవల్లీ దేవసేన సమేత శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారిని రాష్ట్ర మంత్రి కొల్లు రవీంద్ర మంగళవారం దర్శించుకున్నారు. ఆయనకు ఆలయ డిప్యూటీ కమిషనర్ దాసరి శ్రీరామ వరప్రసాదరావు, ప్రధాన అర్చకులు ఆలయ మర్యాదలతో ఘన స్వాగతం పలికారు. ఆలయ ఆవరణలోని నాగపుట్టలో పాలు పోసి, మొక్కుబడులు చెల్లించుకున్న అనంతరం కొల్లు రవీంద్ర స్వామిని దర్శించుకున్నారు. అనంతరం ఆలయ అధికారులు ఘనంగా సత్కరించి ప్రసాదాలను, స్వామి చిత్రపటాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షులు నడకుదుటి జనార్ధన్‌రావు, కార్యదర్శి రావి రత్నగిరి, మోపిదేవి ఎస్ఐ వీర వెంకట సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

బాల్య వివాహాలు చట్టరీత్యా నేరం

ప్రజాశక్తి-తోట్లవల్లూరు: బాల్యవివాహాలు చట్టరీత్యా నేరమని, సమాజంలో ప్రతిఒక్కరు బాల్య వివాహాల వల్ల కలిగే అనర్ధాలను తెలుసుకుని వాటిపట్ల అవగాహన కలిగి ఉండాలని ఐసిడిఎస్ సూపర్వైజర్ నాగమల్లేశ్వరి అన్నారు. మండలంలోని వల్లూరుపాలెం అంగన్వాడి కార్యాలయంలో జరిగిన కిశోర వికాసం కార్యక్రమంలో పాల్గొని కిషోర బాలికలు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, సమాజంలో ఏ విధంగా నడవాలి అనే అంశాలను వివరించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

కోతుల బెడద నివారించాలని నిరసన

ప్రజాశక్తి-మొవ్వ: చినముత్తేవి గ్రామంలో కోతుల బెడదను నివారించాలని మంగళవారం గ్రామస్తులు నిరసన తెలియజేసి సచివాలయంలో సంతకాలతో కూడిన వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు మాదాసు నాగులు, కే మల్లిక, ఎన్ వెంకటేశ్వరమ్మ, వి రంగమ్మ, పి సుబ్బలక్ష్మి, వి మణి, కుమారి, నాగేశ్వరమ్మ, శ్రీలక్ష్మి, కోటేశ్వరమ్మ, జయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి సిపిఎం మండల కార్యదర్శి శీలం నారాయణరావు, చిగురుపల్లి సుబ్రమణ్యం మద్దతు తెలిపారు.

'తల్లీబిడ్డ' డ్రైవర్ల సమస్యలు పరిష్కరించాలి : సిఐటియు

వినతిపత్రం ఇస్తున్న తల్లీబిడ్డ ఎక్స్‌ప్రెస్ డ్రైవర్లు

ప్రజాశక్తి-కలెక్టరేట్ (కృష్ణా): వైద్య ఆరోగ్య శాఖ పరిధిలోని తల్లీబిడ్డ ఎక్స్‌ప్రెస్‌లో కెప్టెన్ (డ్రైవర్స్)గా పని చేస్తున్న ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని ఇన్చార్జి కలెక్టర్ గీతాంజలి శర్మకు మంగళవారం వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా సిఐటియు మండల కార్యదర్శి జయరావు మాట్లాడుతూ గత తొమ్మిది సంవత్సరాలుగా రాష్ట్ర వ్యాప్తంగా 500 మంది వ్యాన్ డైవర్స్‌గా కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ పద్ధతిలో పని చేస్తున్నారన్నారు. వీరికి అరబిందో యాజమాన్యం రూ.8,800 మాత్రమే ఇస్తుందన్నారు. ఇటీవల కాలంలో నిత్యావసర వస్తువుల ధరలు అనేక రెట్లు పెరిగాయని, దీంతో డ్రైవర్లు చాలీచాలని జీతాలతో అనేక ఆర్థిక ఇబ్బందులు పడుతున్నారన్నారు. యాజమాన్యం ఒక్క రూపాయి కూడా పెంచకుండా నిర్లక్ష్యం చేస్తుందన్నారు. ఇచ్చే అరకొర వేతనాలు కూడా సక్రమంగా ఇవ్వడం లేదన్నారు. మూడు, నాలుగు నెలలకి ఒక సారి జీతాలు ఇచ్చే పద్ధతిని యాజమాన్యం అమలు చేస్తుందన్నారు. డ్రైవర్లను ఆప్కాస్‌లో చేర్చి కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వాలని, ఇఎస్ఐ, పిఎఫ్ అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో తల్లీబిడ్డ ఎక్స్‌ప్రెస్ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు సీతారామ్, ఉపాధ్యక్షులు శివ సాయికుమార్, కార్యదర్శి విజయరాజు, ఆంజనేయులు, సుబ్రహ్మణ్యం, ఆదిశేషు తదితరులు పాల్గొన్నారు.

లింగ వివక్షపై అవగాహన

ప్రజాశక్తి-కంకిపాడు: పెనమలూరు మండలం పరిధిలోని వణుకూరు, గంగూరు, గోసాల సచివాలయాలకు సంబంధించిన అంగన్వాడి కేంద్రాలలో మంగళవారం కిశోరి వికాసం సమ్మర్ క్యాంపు నిర్వహించారు. ఈ సందర్భంగా వణుకూరు పంచాయతీ కార్యదర్శి వి పద్మావతి మాట్లాడుతూ ఆడపిల్లల పట్ల లింగ వివక్ష చూపించకూడదని ఆడపిల్లల్ని మగ పిల్లల్ని ఒకే విధంగా చూడాలని ఒకరిని ఎక్కువ ఒకరు తక్కువగా చూడకూడదని అన్నారు. ఈ కార్యక్రమంలో మహిళా కార్యదర్శి డి.వికల్ప, సుధారాణి, జి విజయలక్ష్మి, తబిత, జ్యోతి తదితరులు పాల్గొన్నారు. **పమిడిముక్కల:** మండలంలోని అంగన్వాడి కేంద్రంలో కిశోర బాలికలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎఎన్ఎం వెంకటలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

పశువుల దాణా పంపిణీ

ప్రజాశక్తి-కంకిపాడు: కంకిపాడులోని పశు వైద్యశాలలో సబ్సిడీపై పశువుల దాణాను ఉప సర్పంచ్ రాచూరి చిరంజీవి మంగళవారం అందజేశారు. పశుపోషణలో ప్రభుత్వం పాడి రైతులకు అన్నివిధాలా ప్రోత్సాహం ఇస్తుందని చిరంజీవి అన్నారు. ఈ కార్యక్రమంలో పశు వైద్యాధికారి జి రవికుమార్, సిబ్బంది పాల్గొన్నారు.

నేడు బందరు మినీ మహానాడు

ప్రజాశక్తి-మచిలీపట్నం అర్బన్: బందరు మినీ మహానాడు బుధవారం మచిలీపట్నం నియోజకవర్గం సుల్తానగరం వద్ద గల గోల్డ్ కన్వెన్షన్ హాల్లో మంత్రి కొల్లు రవీంద్ర ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నట్లు కృష్ణాజిల్లా గ్రంధాలయ సంస్థ మాజీ చైర్మన్ గొర్రెపాటి గోపీచంద్ పేర్కొన్నారు. మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

విద్యార్థులకు ఆటల పోటీలు

ప్రజాశక్తి-గుడ్లవల్లేరు మండల కేంద్రమైన గుడ్లవల్లేరు గ్రేడ్-2 శాఖ గ్రంధాలయంలో మంగళవారం వేసవి విజ్ఞాన శిబిరాన్ని నిర్వహించారు. ఈ శిబిరంలో సర్వేపల్లి రాధాకృష్ణ ఘనత గూర్చి విద్యార్థులకు సచివాలయ మహిళా పోలీస్ స్నేహ దివ్యశ్రీ వివరించారు. అనంతరం మ్యూజికల్ చైర్స్ పోటీలను నిర్వహించారు. విజేతలకు వేసవి విజ్ఞాన శిబిరం ముగింపు రోజు బహుమతులు అందజేస్తామని గ్రంథాలయ అధికారిని టి.వాణి తెలిపారు.

సురేఖ మృతి బాధాకరం : రాము

ప్రజాశక్తి-గుడివాడ: దొండపాడు గ్రామ సర్పంచ్ చోరగుడి సురేఖ ప్రమాదవశాత్తు మరణించడం బాధాకరమని, ఆమె కుటుంబ సభ్యులకు పార్టీ తరపునే కాకుండా వ్యక్తిగతంగా కూడా అండగా ఉంటానని గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము పేర్కొన్నారు. సురేఖ కుటుంబ సభ్యులను మంగళవారం ఎమ్మెల్యే పరామర్శించారు. సురేఖ కుమార్తె ఉన్నత స్థితికి చేరుకోవడానికి పార్టీ పరంగానే కాకుండా వ్యక్తిగతంగా తాను సహకరిస్తానని, అధైర్య పడకుండా బాగా చదువుకోవాలంటూ సురేఖ కుమార్తెను ఎమ్మెల్యే ఓదార్చారు. అనంతరం ప్రమాద వివరాలను తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షుడు వాసే మురళి, ప్రభుత్వ ఏరియా హాస్పిటల్ అభివృద్ధి కమిటీ చైర్మన్ జోన్స్ దయానంద్, దొండపాడు గ్రామ ఉప సర్పంచ్ శీను, టిడిపి నాయకులు చోరగుడి సుధాకర్, గుత్తా వెంకటేశ్వరరావు, లింగమనేని శివరావు, గద్దె వెంకటరావు, చోడగుడి రాజారావు తదితరులు పాల్గొన్నారు.

టంగుటూరి వర్ధంతి

ప్రజాశక్తి-అవనిగడ్డ: స్వాతంత్ర సమరయోధులు టంగుటూరి ప్రకాశం పంతులు వర్ధంతిని అవనిగడ్డ టిడిపి కార్యాలయంలో నిర్వహించారు. మంగళవారం నియోజకవర్గ పార్టీ కార్యాలయం వద్ద జరిగిన కార్యక్రమంలో ప్రకాశం పంతులు చిత్రపటానికి ఏఎంసీ చైర్మన్ కొల్లూరి వెంకటేశ్వరరావు పూలదండలు వేసి నివాళులర్పించారు ఈ కార్యక్రమంలో మాచవరపు ఆదినారాయణ, బండే రాఘవ, మాదివాడ రత్నారావు, కొండవీటి గోవింద్, గుంటూరు వినయ్, మెగావత్ గోపి, బచ్చు రాఘవయ్య, పైడిపాముల బాబురావు తదితరులు పాల్గొన్నారు.

భారీ వర్షం... రోడ్లు జలమయం

ప్రజాశక్తి-అవనిగడ్డ: అవనిగడ్డలో మంగళవారం తెల్లవారుజామున భారీ వర్షం కురిసింది. తెల్లవారుజామున నాలుగున్నర గంటల నుండి ఉదయం 7 గంటల వరకు ఎడతెరిపి లేకుండా వర్షం కురవడంతో పల్లపు ప్రాంతాలన్నీ జలమయమయ్యాయి. 57.4 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదైనట్లు అధికారులు తెలిపారు. గత రెండు రోజుల నుండి చిన్నపాటి జల్లులు కురుస్తున్నప్పటికీ మంగళవారం తెల్లవారుజామున కురిసిన భారీ వర్షంతో అవనిగడ్డ నుండి నాగాలంక వైపు వెళ్లే ప్రధాన రహదారి జలమయం

అయ్యింది. అదేవిధంగా ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ వర్షపు నీరు చేరింది. దీనితో ప్రభుత్వ కార్యాలయాలకు వెళ్లే వారికి ఆటంకం ఏర్పడింది. వర్షం నీరు నిల్వ ఉండకుండా ఈవో తోట శ్రీనివాసరావు ఆధ్వర్యంలో సిబ్బంది తగు చర్యలు చేపడుతున్నారు. **గన్నవరం:** గన్నవరం మండలంలో మంగళవారం ఉదయం 6 గంటల నుంచి 8 గంటల వరకు భారీ కుంభవష్టి వర్షం కురిసింది. ఉరుములు, మెరుపులతో వర్షం పడటంతో రోడ్లన్నీ జలమయం అయ్యాయి. మురుగు కాలవలు పొంగాయి. మురుగునీటిలో నడిచేందుకు జనాలు ఇబ్బందులు పడ్డారు.

కొండ ప్రాంతాల్లో సిపిఎం పర్యటన

కొండప్రాంత వాసులతో మాట్లాడుతున్న సత్యబాబు

ప్రజాశక్తి - భవానీపురం : ఉదయం నుండి వచ్చిన వర్షానికి ప్రజల ఇబ్బందులను పరిశీలించేందుకు 50వ డివిజన్ కార్పొరేటర్ బి.సత్యబాబు మంగళవారం కొండ ప్రాంతాల్లో పర్యటించారు. టిఎస్‌పి స్ట్రీట్ ర్యాంప్ మార్గంలో కంకరు అడ్డుగా ఉండటం వల్ల ప్రజలకు, వాహనదారులకు ప్రమాదాలు జరుగుతున్నాయని, వెంటనే తొలగించాలని సంబంధిత అధికారులను కోరారు. వాటర్ వాల్ కోసం నిర్మించిన ప్రాంతంలో పైన సిమెంటు బిల్లలు వేసి ప్రమాదం జరగకుండా నివారించాలని కోరారు. క్వారీ అడ్డరోడ్డులో చెట్టుకొమ్మలు విద్యుత్ వైర్లపై పడి విద్యుత్ సరఫరాకు ఆటంకం కలుగుతుందని, వాటిని తొలగించాలని అన్నారు. గొడుగు బాబూరావు వీధిలో విద్యుత్ వైర్లపై చెట్టుకొమ్మలు కూడా తొలగించాలని, క్వారీ అడ్డరోడ్డు దెబ్బతిన్న ప్రాంతాల్ని బాగు చేయాలని కోరారు. ప్రమాదకరంగా ఇళ్లపై ఉన్న విద్యుత్ వైర్లను తొలగించాలని అధికారులకు వినతిపత్రాలు ఇచ్చినట్లు కార్పొరేటర్ బి.సత్యబాబు తెలిపారు. ఇంతవరకు అధికారులు స్పందించడం లేదని తెలిపారు. ఈ సమస్యలను విద్యుత్ విఎంసి అధికారులు వెంటనే స్పందించి పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ పర్యటన జండా చెట్టు ఏరియా వాటర్ ట్యాంక్ ఏరియా, జోడు బొమ్మలు ప్రాంతాల్లో చేశారు. ఈ పర్యటనలో శానిటరీ ఇన్‌స్పెక్టర్ రవిశంకర్ స్థానిక సిపిఎం నాయకులు పి.రాజు, మహేష్, దుర్గారావు తదితరులు పాల్గొన్నారు.

లింగ వివక్షపై అవగాహన

ప్రజాశక్తి - వత్సవాయి : మండలం సచివాలయంలో జిల్లా మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ కిశోర వికాసం వేసవి సెలవుల కార్యమాలలో భాగంలో కిశోర బాలికలకు ఆడపిల్లల పట్ల లింగ వివక్ష, అసమానతలపై అవగాహన సదస్సు నిర్వహించారు. జిల్లా బాలల పరిరక్షణ అధికారి ఎం.రాజేశ్వరరావు మాట్లాడుతూ వేసవి సెలవుల్లో మే 2 నుండి జూన్ 10 వరకు, 11 సంవత్సరాల నుండి 18 సంవత్సరల కిశోరి బాలికలకు ప్రత్యేక క్యాలెండర్ ద్వారా బాల్య వివాహాలు, పోక్స్, ఋతుక్రమం, వ్యక్తిగత పరిశుభ్రత, లింగ వివక్ష, అసమానతలు, ఆరోగ్యం పై అవగాహన సదస్సులు నిర్వహిస్తున్నామన్నారు. సూపెర్వైసర్ బిబిజాన్ మాట్లాడుతూ సమాజం లో స్త్రీ పురుషులు అనే భేదం లేకుండా అందరు సమానులే అని పేర్కొన్నారు. లీగల్ ఆఫీసర్ కిరణ్ కుమార్ పోక్సో చట్టంపై అవగాహన కల్పించారు. మహిళ సంరక్షణ కార్యదర్శి మాట్లాడుతూ బాలికలకు సమాజంలో సమస్యలు ఎదురైతే వెంటనే చైల్డ్ హెల్ప్‌లైన్ నెంబర్ 1098కు కాల్ చేయాలనీ పేర్కొన్నారు. వాసవ్య మహిళ మండలి క్లస్టర్ కోఆర్డినేటర్ వెంకటేశ్వర్లు బాల్య వివాహాల వ్యతిరేకంగా ప్రతిజ్ఞ చేయించారు. మహిళా సంరక్షణ కార్యదర్శులు, అంగన్వాడీ టీచర్లు, ఆశ వర్కర్లు, కిశోర బాలికలు హాజరయ్యారు.

నియోజకవర్గాల వారీగా టిడిపి మినీ మహానాడు

విజయవాడ సింగ్‌నగర్‌లో మినీ మహానాడులో మాట్లాడుతున్న ఎంపి

మైలవరం మినీ మహానాడులో మాట్లాడుతున్నఎంఎల్ఎ వసంత

టిడిపి మినీ మహానాడు కార్యక్రమాలు నియోజకవర్గాల్లో మంగళవారం నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో ఎంపి కేశినేని శివనాథ్, ఆయా నియోజకవర్గాల ఎంఎల్ఎలు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. నూతన కార్యవర్గం, మండలాల వారీగా అధ్యక్షులను ఎన్నుకున్నారు.

ప్రజాశక్తి - విజయవాడ : విజయవాడ సింగ్ నగర్ లోని షాది ఖానాలో సెంట్రల్ నియోజకవర్గం టిడిపి మిని మహానాడు జరిగింది. నియోజకవర్గంలోని పార్టీ నాయకులు, అనుబంధ సంఘాల నాయకులు కార్యకర్తలు విచ్చేశారు. సెంట్రల్ నియోజకవర్గంలో పార్టీ నిర్వహించిన కార్యక్రమాలపై, కార్యకలాపాలపై చర్చించి రాబోవు రోజులకు భవిష్యత్తు కార్యాచరణను ఈ మహానాడులో నిర్ణయించి తీర్మానాలు చేశారు. యంపి కేశినేని శివనాద్ (చిన్ని) మాట్లాడుతూ నియోజకవర్గం అభివృద్ధికి స్థానిక ఎమ్మెల్యే, తాను కలిసి కట్టుగా పని చేస్తానన్నారు. మినీ మహానాడుకు అధ్యక్షత వహించిన ఎమ్మెల్యే బొండా ఉమామహేశ్వరరావు అధ్యక్షత వహించి మాట్లాడుతూ నియోజకవర్గం అభివృద్ధికి శక్తి వంచన లేకుండా కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ కోఆర్డినేటర్ నవనీతం సాంబశివరావు, లుక్కా సాయిరాం గౌడ్, ఆనంద్ సూర్య, గొట్టుముక్కల రఘురామరాజు, కార్పొరేటర్లు నెలిబండ్ల బాలస్వామి, వీరమాచినేని లలిత, చెన్నగిరి రామ్మోహన్, వల్లభనేని రాజేశ్వరి, కంచి దుర్గ, తదితరులు పాల్గొన్నారు. **జగ్గయ్యపేట :** పట్టణ సమీపంలోని చిల్లకల్లు రోడ్డులో గల శుభమస్తు ఫంక్షన్ హాల్‌లో మంగళవారం జగ్గయ్యపేట నియోజకవర్గ స్థాయి టిడిపి మినీ మహానాడు కార్యక్రమం నిర్వహించారు. జగ్గయ్యపేట నియోజకవర్గ స్థాయి మినీ మహానాడు కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విజయవాడ ఎంపి కేశినేని శివనాథ్ (చిన్ని) హాజరయ్యారు. మినీ మహానాడులో విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్, ఎంఎల్ఎ శ్రీరామ్ రాజగోపాల్ టిడిజి జిల్లా అధ్యక్షుడు, కృష్ణాజిల్లా సహకార కేంద్రబ్యాంక్ చైర్మన్ నెట్టెం రఘురామ్‌కి జన్మదిన శుభాకాంక్షలు తెలిపి శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్ (చిన్ని) మాట్లాడుతూ పోలంపల్లి ఎత్తిపోతల పథకం, కంచల వేదాద్రి ఎత్తిపోతల పథకానికి నెలకొన్న సమస్యల పరిష్కారానికి రెండు నెలల్లో బడ్జెట్ విడుదలవుతుందన్నారు. జగ్గయ్యపేటలో ప్రభుత్వ కళాశాలకి డిపిఆర్ సిద్ధం అయ్యిందని, త్వరలోనే ప్రభుత్వ కళాశాల జగ్గయ్యపేటకి రానుందన్నారు. వైకుంటపురం–అమరావతి మధ్య కృష్ణానదిపై బ్రిడ్జి వస్తేసాగు నీరు–తాగునీరు సమస్య తీరుతుందన్నారు. ఈ కార్యక్రమంలో జగ్గయ్యపేట నియోజకవర్గం పరిశీలకుడు దొంతు చిన్న, జగ్గయ్యపేట టౌన్ మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర, టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. **మైలవరం :** ఎపి సమగ్ర అభివృద్ధి, పేదల అభ్యున్నతితో పాటు కార్యకర్తల సంక్షేమానికి టిడిపి పెద్ద పీట వేస్తుందని ఎంఎల్ఎ వసంత వెంకట కృష్ణ ప్రసాద్ పేర్కొన్నారు. మైలవరం నియోజకవర్గ మినీ మహానాడు మంగళవారం స్థానిక ఎస్‌విఎస్ కళ్యాణ మండపంలో జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీ స్థాపించిన తొమ్మిది మాసాల్లోనే అధికారంలోకి వచ్చిన పార్టీ టిడిపి అన్నారు. ముందుగా నియోజకవర్గ తెలుగు యువతఅధ్యక్షులు లంక లితీష్ భారీ ర్యాలీ నిర్వహించి ఎమ్మెల్యే వసంతకు గజమాలతో స్వాగతం పలికారు. ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేశారు. ఇ **నందిగామ :** పెద్దవరంలో 500 ఎకరాల్లో పరిశ్రమల్లో రాబోతున్నాయని విజయవాడ పార్లమెంటు సభ్యుడు ఎంపి కేశినేని శివనాథ్ (చిన్ని) పేర్కొన్నారు. మంగళవారం రాత్రి నందిగామలో నందిగామ నియోజకవర్గంలో మినీ మహానాడు సమావేశం జరిగింది. ముందుగా ఎన్టీఆర్ విగ్రహానికి జిల్లా పార్టీ అధ్యక్షుడు నెట్టెం రఘురామ్, ఎంపి కేశినేని శివనాథ్‌లతో పాటు టిడిపి శ్రేణులు నివాళులర్పించారు. అనంతరం నియోజకవర్గ అభివృద్ధికి సంబంధించి పలు తీర్మానాలు ప్రవేశపెట్టారు. ఎంపి కేశినేని శివనాథ్ ఆ తీర్మానాలకు ఆమోదం తెలిపారు. నందిగామ నుంచి అమరావతికి రైల్వే లైన్ వెళ్లనుందన్నారు. తెలంగాణ నుంచి పలు రైళ్లు వయా నందిగామ నుంచి వెళతాయన్నారు. వేద్రాది ఎత్తిపోతల పథకానికి సంబంధించి బడ్జెట్ మంజూరు అయిందని, ఆర్థిక శాఖ దగ్గర వుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో నందిగామ నియోజకవర్గ పరిశీలకులు బోస్, ఎన్.ఎస్.పి ఎడమ కాలవ చైర్మన్ కోట వీరబాబు, మున్సిపల్ చైర్మన్ మండవ కృష్ణ కుమారి, కంచికచర్ల మార్కెట్ యార్డ్ చైర్మన్ కోగంటి బాబు, టౌన్ పార్టీ అధ్యక్షుడు ఏల్చూరి రాము, మండల పార్టీ అధ్యక్షులు, వీరంకి వీరాస్వామి, తదితరులు పాల్గొన్నారు.

విద్యుద్ఘాతంతో కార్మికుడు మృతి

ప్రజాశక్తి - వత్సవాయి : విద్యుద్ఘాతంతో ఓ కార్మికుడు మృతి చెందిన సంఘటన మండలంలోని చిట్యాల గ్రామ సమీపంలో చోటు చేసుకుంది. సమాచారం మేరకు బీహార్ రాష్ట్రానికి చెందిన కార్మికుడు బిందు నీరవ్ కుమార్ (20) చిట్యాల గ్రామ సమీపంలో సిమెంట్ కరెంట్ స్తంభాల తయారీ పరిశ్రమలో పనిచేస్తున్నాడు. మంగళవారం స్తంభాల కంపెనీలో పనిచేస్తుండగా షాక్ తగిలిపడిపోయాడు. నీరవ్‌ను జగ్గయ్యపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ మృతి చెందాడు.

వసతి సముదాయాల పరిశీలన

ప్రజాశక్తి - వన్‌టౌన్ : శ్రీ దుర్గా మల్లేశ్వరస్వామి దేవస్థానం ఆధ్వర్యంలో యాత్రికుల సౌకర్యార్థం నిర్వహించబడుతున్న వసతి సముదాయాలను మంగళవారం ఆలయ కార్యనిర్వహణాధికారి వి.కె.శీనానాయక్ పరిశీలించారు. వన్‌టౌన్ మాడపాటి అతిథి గృహం మొదట పరిశీలించారు. ఆన్‌లైన్ ద్వారా వసతి బుకింగ్ వివరాలు, రిజిష్టర్లు తనిఖీ చేశారు. యాత్రికులకు ఏ విధమైన సదుపాయాలు అందుతున్నాయో తెలుసుకున్నారు. సి.వి.రెడ్డి చారిటీస్ విశ్రాంతి సముదాయం పరిశీలించారు. దేవస్థానం ఉద్యోగుల నివాస సముదాయమైన గుణదల క్వార్టర్స్ పరిశీలించారు. ఇక్కడ ఎన్ని నివాసాలు ఉన్నాయి, ఎంత మంది సిబ్బంది నివాసం ఉంటున్నారు, కట్టడాల వయసు అనే వివరాలు తెలుసుకున్నారు. వేద విద్యను అందుబాటులోకి తీసుకు రావడానికి గానూ దేవస్థానం ఆధ్వర్యంలో పోరంకిలో నిర్వహిస్తున్న స్మార్త వేద పాఠశాలను కార్యనిర్వాహణాధికారి పరిశీలించారు. ఎంత మంది వేద విద్యార్థులు చదువుకుంటున్నారు, అధ్యాపకుల సంఖ్య, విద్యార్థులకు కల్పిస్తున్న సౌకర్యాలు గురించి సిబ్బందిని అడిగి వివరాలు తెలుసుకున్నారు. తిరుమల తిరుపతి దేవస్థానం తర్వాత రాష్ట్రంలో రెండో అతి పెద్ద దేవస్థానం అయిన ఈ ఆలయంలో ఉన్న వనరులు, సదుపాయాలు గురించి అధ్యయనం చేస్తున్నానని, సిబ్బందిని ఆదేశించేటప్పుడు, ఫైల్స్ పరిశీలన చేసేటప్పుడు ప్రాథమిక పరిజ్ఞానం ఉంటుందని అన్నారు. సమస్య తీవ్రత స్వయంగా పరిశీలింయడంతో సమస్య పరిష్కారం అవుతుందని ఇఒ తెలిపారు.

ఎయిడ్స్ నియంత్రణపై అవగాహన

ప్రజాశక్తి - ఇబ్రహీంపట్నం : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎయిడ్స్ నియంత్రణ సంస్థ ఆదేశాల మేరకు జిల్లా వైద్య ఆరోగ్య శాఖ జిల్లా ఎయిడ్స్ నివారణ, నియంత్రణ సంస్థ ఆధ్వర్యంలో మంగళవారం ఇబ్రహీంపట్నంలోని రింగ్ సెంటర్‌లో వీధి నాటకం ద్వారా హెచ్ఐవి ఎయిడ్స్‌పై అవగాహన కార్యక్రమం చేపట్టారు. కళాభారతి ప్రసాద్ బాబు కళా బృందంతో వీధి నాటకం ద్వారా హెచ్.ఐ.వి ఎయిడ్స్‌పై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా వీధి నాటకం ద్వారా హెచ్ఐవి ఎయిడ్స్ వ్యాధి ఎలా వస్తుంది, ఎటువంటి జాగ్రత్తలు తీసుకోవాలి, హెచ్ఐవి ఎయిడ్స్ వ్యాధిగ్రస్తుల పట్ల వివక్షత చిన్న చూపు లేకుండా ఎలా సమాజంలో కలిసి జీవించాలి అనే అంశంపై అవగాహన కల్పించారు. హెచ్ఐవి ఎయిడ్స్ టీబీ వ్యాధి గురించి, సుఖ వ్యాధులు, చికిత్స గురించి కండోమ్ ఉపయోగం గురించి, హెచ్ఐవి ఎయిడ్స్ యాక్ట్ 2017 గురించి కళ్ళ భారతి ప్రసాద్ బాబు కళా బృందం వారు చక్కగా అవగాహన కలిగించారు. ఈ కార్యక్రమంలో స్నేహ ప్రాజెక్టు మేనేజర్ కె.రవి శంకర్, సిబ్బంది పాల్గొన్నారు.

శ్రీవాహిణిలో ఎపి సెట్ పరీక్షలు

ప్రజాశక్తి - తిరువూరు : తిరువూరు శ్రీవాహిణి ఇంజనీరింగ్ కాలేజీలో ఏపీ సెట్ పరీక్షలు జరుగుతున్నాయి. సోమవారం, మంగళ వారం బైపీసీ విద్యార్థులకు నిర్వహించగా బుధవారం నుండి 27వ తేదీ వరకు ఎంపీసీ విద్యార్థులకు నిర్వహించనున్నట్లు కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ రంగా నాగేంద్రబాబు తెలిపారు. మొత్తం 14 సెషన్స్‌లో రెండువేల మంది విద్యార్థులు పాల్గొంటారని చెప్పారు.

ప్రకాశం పంతులు చిత్ర పటానికి నివాళి

ప్రజాశక్తి - కంచికచర్ల : కంచికచర్ల శాఖ గ్రంథాలయంలో మంగళవారం ఆంధ్ర కేసరి టంగుటూరి ప్రకాశం పంతులు 68వ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. ప్రకాశం పంతులు చిత్రపటానికి హైస్కూల్ తెలుగు మాస్టర్ ఎస్‌కె ఇస్మాయిల్ పూలమాలవేసి నివాళులర్పించారు. ప్రకాశం పంతులు జీవిత విశేషాలు విద్యార్థులకు ఇస్మాయిల్ వివరించారు. అనంతరం విద్యార్థులకు డాన్స్ మాస్టర్ బిట్రా రాహుల్ కుమార్ డాన్స్ నేర్పించారు. విద్యార్థులకు పుస్తక పఠనం చేయించారు. ఈ కార్యక్రమానికి గ్రంథాలయాధికారులు రామచంద్రుడు, క్రాఫ్ట్ మాస్టర్ ఎం.కనకారావు, డ్రాయింగ్ మాస్టర్ నీలం సర్వేశ్వరరావు, తదితర గ్రంథాలయ పాఠకులు విద్యార్థులు పాల్గొన్నారు.

అవగాహన కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థులు

సహజ పానీయాలనే తాగాలి

ప్రజాశక్తి - తిరువూరు : శీతల పానీయాలు సేవించడం కంటే సహజ పానియాలైన కొబ్బరి నీళ్ళు, మజ్జిగ, నిమ్మకాయ నీళ్లను సేవించాలని తిరువూరు జనవిజ్ఞాన వేదిక అధ్యక్షులు మోదుగు సుధాకర్ విద్యార్థులకు సూచించారు. గత 25 రోజుల నుండి తోసా ఆధ్వర్యంలో సర్వోదయ పాఠశాలలో నిర్వహిస్తున్న వేసవి శిక్షణ శిబిరాన్ని ఆయన మంగళవారం సందర్శించి జనవిజ్ఞాన వేదిక రూపొందించిన శీతల పానీయాలు వద్దు – సహజ పానీయాలే ముద్దు కరపత్రాలను ఆవిష్కరణ చేశారు. విద్యార్థులు మొబైల్ ఫోన్స్ అడిక్ట్ కాకుండా, వాటిని జ్ఞాన సమపార్జనకు ఉపయోగించాలని అయన కోరారు. ఈ కార్యక్రమంలో రిసోర్స్ పర్సన్ స్వామి, విద్యార్థులు పాల్గొన్నారు.

బందరులో...

అవనిగడ్డలో...

బంటుమిల్లిలో...

పోరాటాలతోనే సమస్యలకు పరిష్కారం

కార్మికుల నిరసన కార్యక్రమాల్లో కార్మిక, ప్రజా సంఘాల నేతలు

కోడూరు సెంటర్‌లో నిరసన తెలుపుతున్న సిఐటియు నాయకులు, ఆశాలు

కేంద్ర ప్రభుత్వం అవలంభిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను వ్యతిరేకిస్తూ మంగళవారం ప్రజా సంఘాల ఆధ్వర్యంలో కృష్ణాజిల్లాలో నిరసన ప్రదర్శనలు నిర్వహించారు. ఈ సందర్భంగా తహశీల్దార్ కార్యాలయాల్లో, సచివాలయాల్లో వినతిపత్రాలు అందజేశారు. కార్మిక చట్టాలను కాపాడాలని, లేబర్ కోడ్‌లను వెనక్కి తీసుకోవాలని, స్కీం వర్కర్లను ఉద్యోగులుగా గుర్తించాలని, కాంటాక్ట్ కార్మికులను రెగ్యులర్ చేయాలని, మధ్యాహ్నం భోజనం కార్మికులకు పెండింగ్ బిల్లులు, జీతాలు విడుదల చేయాలని, బిల్డింగ్ సంక్షేమ బోర్డును పటిష్టంగా అమలు చేయాలని తదితర సమస్యలు పరిష్కరించాలని నాయకులు కోరారు.

ప్రజాశక్తి-మచిలీపట్నం అర్బన్: కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సామాన్యులకు, పేదలకు వ్యతిరేకంగా కొత్త చట్టాలు తీసుకొస్తూ కార్పొరేట్లకు అనుకూలంగా పరిపాలన చేస్తున్నాయని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు వై.నరసింహారావు ఆందోళన వ్యక్తం చేశారు. మచిలీపట్నం కోనేరు సెంటర్లో ప్రజా సంఘాల నేతృత్వంలో పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన నాలుగు లేబర్ కోడ్స్‌ను, జాతీయ ప్రయోజనాలకు వ్యతిరేకంగా కేంద్ర ప్రభుత్వం అవలంభిస్తున్న ప్రైవేటీకరణ విధానాలను ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పౌర సంక్షేమ సంఘం నాయకులు కొడాలి శర్మ, రాష్ట్ర మత్స్యకార సంఘం నాయకులు కొల్లాటి శ్రీనివాసురావు, సిఐటియు జిల్లా కోశాధికారి బూర సుబ్రహ్మణ్యం, మండల కార్యదర్శి చిరువోలు జయరావు, ప్రజా సంఘాల నాయకులు కిరణ్మయి, అంగత రమాదేవి, చొక్కాకుల బుల్లెమ్మ, ఒంటిపులి లక్ష్మణరావు, ఎర్రంశెట్టి ఈశ్వరరావు, మహమ్మద్ యూనస్, దొవారి విజయరాజు పాల్గొన్నారు. **మొవ్వ:** మొవ్వ తహశీల్దార్ కార్యాలయం వద్ద నిరసన తెలియజేశారు. సమస్యల పరిష్కారానికి జూలై 9న జరిగే కార్మిక సమ్మెను జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల కార్యదర్శి కాకి రాజశేఖర్, పంచాయతీ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు కొడాలి శ్రీనివాసరావు, ప్రజా సంఘాల నాయకులు ఏనుగు శ్రీనివాసరావు, దేవామణి, పెదముత్తేవిరాణి, ఎస్తేరు రాణి, శీలం కాటయ్య, కొడాలి కరుణాకర్ పాల్గొన్నారు. అవురుపూడి, చినముత్తేవి, కాజ గ్రామాల్లో సచివాలయాల వద్ద ప్ల కార్డులతో నిరసన తెలియజేసి సచివాలయ అధికారులకు వినతిపత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు శీలం నారాయణరావు, కొడాలి కరుణాకరరావు, మురహరిరెడ్డి, జొన్నలగడ్డ భాస్కరరావు, జనార్ధన్‌రావు, అర్జునరావు తదితరులు పాల్గొన్నారు. **ఉయ్యూరు:** ఉయ్యూరు సెంటర్ టాక్సీ స్టాండ్ వద్ద సిఐటియు ఆధ్వర్యంలో నిరసన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి కంచర్లపల్లి వేణుగోపాలరావు, సభ్యులు బి.రాజేష్, ఆకవరపు తిరుపతయ్య, ఐద్వా జిల్లా సహాయ కార్యదర్శి బి కీర్తి, ఇబ్రహీం, సాయి శీను తదితరులు పాల్గొన్నారు. కడవకొల్లు, కాటూరు, కలవపాముల, ముదునూరు, బోళ్లపాడు గ్రామాల సచివాలయాల్లో వినతిపత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి పవన్ కుమార్, రైతు సంఘం జిల్లా కమిటీ సభ్యులు అన్నే సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు. **గన్నవరం:** గన్నవరం రెవెన్యూ కార్యాలయం ఎదుట వివిధ రంగాలకు చెందిన కార్మికులు ఆందోళన చేశారు. సిఐటియు జిల్లా నాయకులు కళ్లం వెంకటేశ్వరరావు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు బెజవాడ తాతబ్బాయి, మిరప నాగేశ్వరరావు, సూరగని సాంబశివరావు, శివా చారి, మల్లంపల్లి ఆంజనేయులు, గణేష్, సాంబా, కుమారి తదితరులు పాల్గొన్నారు. అనంతరం రెవెన్యూ కార్యాలయంలో వినతిపత్రం సమర్పించారు. **మచిలీపట్నం రూరల్:** నాలుగు లేబర్ కోడ్లను ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేస్తూ పెడన బస్టాండ్ సెంటర్ నుండి బంటుమిల్లి రోడ్డు సెంటర్ వరకు ఆశ వర్కర్లు ప్రదర్శన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా నాయకురాలు పరుచూరి ధనశ్రీ, పంచల నరసింహారావు, గోరు రాజు తదితరులు పాల్గొన్నారు. **బంటుమిల్లి:** గుండా బత్తుల ఆంజనేయులు స్మారక భవనం నుండి లక్ష్మీపురం సెంటర్ మీదుగా పాత బస్టాండు సొంత బజారు తాసిల్దారు ఆఫీస్ వరకు ప్రదర్శన నిర్వహించారు. అనంతరం తాసిల్దార్ కాగిత పూర్ణచంద్రరావుకు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల కార్యదర్శి మాజేటి శివ శ్రీనివాసరావు, పరుచూరి ధనశ్రీ, గౌరిశెట్టి నాగేశ్వరరావు, బుర్ర రత్నకుమారి, అజయ్ ఘోష్ తదితరులు పాల్గొన్నారు. కృత్తివెన్నులో తహసిల్దార్‌కు, నీలిపూడి, చిన్నపాండ్రాక, ఎండపల్లి గ్రామ సచివాలయాల్లో వినతిపత్రాలు అందజేశారు. **ఉంగుటూరు:** మండల కేంద్రంలోని సచివాలయం వద్ద ప్రజాసంఘాల ఆధ్వర్యంలో నిరసన తెలిపారు. అనంతరం కార్యదర్శికి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో కౌలు రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు టివి లక్ష్మణస్వామి, వెంకటేశ్వరరావు, రామరాజు తదితరులు పాల్గొన్నారు. **కోడూరు:** కోడూరు ప్రధాన సెంటర్లో నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో పొలాబత్తిన మోహన్రావు, ఆవుల బసవయ్య, రేపల్లె యోగప్రకాష్, కొప్పనాతి తాతయ్య పాల్గొన్నారు. **గన్నవరం (హనుమాన్ జంక్షన్):** హనుమాన్ జంక్షన్ సిఐటియు ఆఫీస్ నుండి నాలుగు రోడ్ల కూడలి వరకు ప్రదర్శన అనంతరం విజయవాడ రూట్‌లో నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో కళ్లం వెంకటేశ్వరరావు, రమ, రాజనాల సురేష్, నల్లి ఆంజనేయులు పాల్గొన్నారు. **కంకిపాడు:** కంకిపాడు ప్రజా సంఘాల ఆధ్వర్యంలో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా కౌలు రైతుల సంఘం రాష్ట్ర కార్యదర్శి ఎం.హరిబాబు మాట్లాడుతూ జాతీయ ప్రయోజనాలకు వ్యతిరేకంగా కేంద్ర ప్రభుత్వం అవలంభిస్తున్న ప్రైవేటీకరణ విధానాలను ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. అనంతరం సమస్యలతో కూడిన అర్జీని డీటీకి అందజేశారు. ఈ కార్యక్రమంలో కుమారి, నరేష్, శివశంకర్, జాన్ మోజేష్ పాల్గొన్నారు. పెనమలూరు మండలం పోరంకి సెంటర్లో కార్మికులు ర్యాలీ నిర్వహించి నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో పెనమలూరు మండల సిఐటియు కార్యదర్శి ఉప్పాడ త్రిమూర్తులు, లక్ష్మీ ప్రసన్న, బాణావతి రాణి తదితరులు పాల్గొన్నారు. **మోపిదేవి:** మోపిదేవిలో తాసిల్దార్ మేడపాటి శ్రీవిద్యకు వినతిపత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో తిరువూరు రాజశేఖర్, బెజవాడ నాగేశ్వరావు, మరీదు సురేష్‌బాబు పాల్గొన్నారు. **తోట్లవల్లూరు:** తోట్లవల్లూరు మండల కేంద్రంలో నిరసన ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పి.రంగారావు, జుజ్జువరపు ఏసోబు, స్వరూపరాణి పాల్గొన్నారు. **అవనిగడ్డ:** అవనిగడ్డ బస్టాండ్ సెంటర్లో కార్మికులు నిరసన ప్రదర్శన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎం.పోలినాయుడు, నాగమణి, అన్నపరెడ్డి నాగేశ్వరరావు, యాసం శ్రీనివాసరావు పాల్గొన్నారు. **గుడివాడ :** గుడివాడ పట్టణంలో కొత్త మున్సిపల్ ఆఫీస్ దగ్గర నుంచి ఆర్డిఓ ఆఫీస్ వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆర్‌సిపి.రెడ్డి, శివ నాగమల్లేశ్వరరావు, రేపాని కొండ, గూడపాటి ప్రకాష్, సిహెచ్.సత్యనారాయణ, కొమ్ము సురేష్, ఐద్వా పట్టణ కార్యదర్శి పి రజిని పాల్గొన్నారు. **పామర్రు:** పామర్రు ఎన్టీఆర్ సర్కిల్ వద్ద నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఒడుగు గంగాధర ప్రసాద్, వి.పెదబాబు, నాగభూషణం పాల్గొన్నారు. **ఘంటసాల:** ఘంటసాల సెంటర్లో సీఐటీయూ ఆధ్వర్యంలో నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో యద్దనపూడి మధు, వాకా రామచంద్రరావు, మహమ్మద్ కరీముల్లా, మేడంకి వెంకటేశ్వరరావు. గొరుముచ్చు వెంకటేశ్వరరావు పాల్గొన్నారు. **పమిడిముక్కల:** మండల కేంద్రంలో ధర్నా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కోసూరు శివనాగేంద్ర, హేమలత, రజినికుమారి తదితరులు పాల్గొన్నారు. **చల్లపల్లి:** చల్లపల్లి ప్రధాన సెంటర్లో సిఐటియు, ప్రజాసంఘాల ఆధ్వర్యంలో నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో యద్దనపూడి మధు, మేడేపల్లి వెంకటేశ్వరరావు, వాకా రామచంద్రరావు, తలారి నాగేశ్వరరావు, చల్లపల్లి గంగాభవాని, మహమ్మద్ కరిముల్లా పాల్గొన్నారు.

గన్నవరంలో...

కృత్తివెన్నులో...

మొవ్వలో...

పామర్రులో...

పమిడిముక్కలో...

పోరంకిలో...

తోట్లవల్లూరులో...

చల్లపల్లిలో...

గుడివాడలో...

ఘంటసాలలో...

ఉయ్యూరులో...

కెబిఎన్‌లో ఉచిత దంతవైద్య శిబిరం

ప్రజాశక్తి - వన్‌టౌన్ : కెబిఎన్ కళాశాల ఎన్ఎస్ఎస్, రెడ్ రిబ్బన్ క్లబ్ సంయుక్త నిర్వహణలో మంగళవారం ఉచిత దంత వైద్య శిబిరం నిర్వహించారు. సిబార్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ డెంటల్ సైన్సెస్ (గుంటూరు) సహకారంతో నిర్వహించిన ఈ కార్యక్రమంలో కళాశాల విద్యార్థులు 500 మందికి ఉచితంగా దంతవైద్య పరీక్షలు నిర్వహించారు. చిగుళ్ళ నుంచి రక్తం కారడం, పిప్పి పన్ను, ప్రమాదాల కారణంగా విరిగిన పన్ను తదితర సమస్యలకు సంబంధించిన పరీక్షలు చేసి, విద్యార్థులకు మందులు ఇచ్చారు. తొలుత జరిగిన సమావేశంలో ప్రముఖ దంతవైద్యులు డాక్టర్ పి.శ్రీనివాస్ మాట్లాడుతూ దంత సమస్యలు కేవలం వృద్ధాప్యంలో వస్తాయనే భావన చాలామందిలో ఉందని, అది పూర్తిగా అపోహ అన్నారు. సమస్య తొలిదశలో అశ్రద్ధ చెయ్యటం వల్ల దంతాలు తీసే ప్రమాదం ఏర్పడుతుందన్నారు. దంతాల సమస్యలకు చిట్కా వైద్యం చెయ్యటం ఉత్తమం కాదన్నారు. ప్రిన్సిపాల్ డాక్టర్ జి.కృష్ణవేణి మాట్లాడుతూ కొన్నిసార్లు దంత సమస్యలు ఇతర ఆరోగ్య సమస్యలకు దారితీయవచ్చని, అవగాహనతో ప్రాథమిక దశలోనే సమస్యలు నివారించుకోవాలని సూచించారు. హిందూ హై స్కూల్స్ కమిటీ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ డాక్టర్ వి.నారాయణరావు, వైస్ ప్రిన్సిపాల్స్ డాక్టర్ ఎం.వేంకటేశ్వరరావు, డాక్టర్ కె.రామకష్ణ, పి.ఎల్.రమేష్, ఎన్ ఎస్ ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్స్ డి.పవన్, ఎన్.సాంబశివరావు, గౌతమిదేవి తదితరులు పాల్గొన్నారు.

కొనసాగుతున్న గ్రంథాలయ వేసవి విజ్ఞాన తరగతులు

ప్రజాశక్తి జగ్గయ్యపేట: పట్టణంలోని గ్రేడ్ 1 శాఖా గ్రంథాలయంలో వేసవి విజ్ఞాన తరగతులలో భాగంగా మంగళవారం విద్యార్థులచే పుస్తక పఠనం చేయించారు. తదుపరి గణిత ఉపాధ్యాయులు ఎన్ దాస్ ముఖ్యమైన గణిత సూత్రాలు వివరించారు. అనంతరం ఆంగ్ల ఉపాధ్యాయులు వినోద్ బాబు స్పోకెన్ ఇంగ్లీష్ లో మెయిన్ వెర్బ్స్ విద్యార్థులను అడిగి వారితో చెప్పించారు. గ్రంథాలయాధికారి ఆలేటి ప్రభ, సిబ్బంది జె శ్యామల, రమేష్, రాము పాల్గొన్నారు.

బ్రావియా కొత్త టెలివిజన్ సిరీస్ విడుదల

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : సోనీ సంస్థ నూతనంగా 4కె అల్ట్రా ఎల్ఇడి బ్రావియా టివిలను మార్కెట్లోకి తీసుకువచ్చినట్లు సంస్థ ఇన్చార్జ్ యు.ప్రతాప్ తెలిపారు. నగరంలోని సోనీ షోరూంలో ఏర్పాటు చేసిన సమావేశంలో వివరాలను తెలిపారు. తమ టీవీలను అప్‌గ్రేడ్ చేసుకోవాలనుకునే వారికి వినోద అనుభవాన్ని మెరుగుపరచడానికి రూపొందించబడిన 4కె అల్ట్రా హెచ్డి ఎల్ఈడి డిస్ప్లే సాంకేతికతను కలిగి ఉన్న బ్రావియా 2 2 సిరీస్‌ను సోనీ పరిచయం చేసింది. అన్నారు. గూగుల్ టీవీతో అనుసంధానించబడిన ఈ టివి, వినియోగదారులు విస్తృత శ్రేణి యాప్‌లు, స్ట్రీమింగ్ సేవలు, లైవ్ టీవీ ఛానెల్‌లను సులభంగా యాక్సెస్ చేయడానికి అనుమతిస్తుందని తెలిపారు. సోనీ కొత్త బ్రావియా 2 2 సిరీస్ 108 సెం.మీ (43), 126 సెం.మీ (50), 139 సెం.మీ (55), 164 సెం.మీ (65), 189 సెం.మీ (75) స్క్రీన్ పరిమాణాల్లో అందుబాటులో ఉందన్నారు. వివరాలకు అన్ని ఎలెక్ట్రానిక్ షోరూంలో లేదా సోనీ షోరూమ్‌లో సంప్రదించవచ్చని తెలిపారు.

లేబర్ కోడ్‌లపై నిరసనలు ఉధృతం

రద్దు చేయాలని డిమాండ్

కంచికచర్లలో...

కార్మిక హక్కులు కాలరాస్తున్న లేబర్ కోడ్స్‌ను రద్దు చేయాలని, కనీస వేతన చట్టాన్ని అమలు చేయాలని పలు రంగాల కార్మికులు మంగళవారం నిరసన ర్యాలీ నిర్వహించారు. తహశీల్దార్లకు వినతిపత్రాలు అందజేశారు.

ప్రజాశక్తి - మైలవరం : స్థానిక సిఐటియు కార్యాలయం నుండి పోస్ట్ ఆఫీస్ రోడ్డు, విజయవాడ బస్టాప్ వరకు ఈ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా కార్యదర్శి సిహెచ్.సుధాకర్ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఆశ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షురాలు పత్తిపాటి జ్యోతి, పంచాయతీ వర్కర్స్ యూనియన్ నాయకులు ఎర్రంశెట్టి వీరమ్మ, బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ మండల అధ్యక్షులు మధు శ్రీనివాసరావు, కోటి, ప్రసాద్, సిఐటియు నాయకులు వరప్రసాద్, వర్కర్స్ యూనియన్ నాయకులు మారేశ్వర రావు, వివిధ రంగాల కార్మికులు పాల్గొన్నారు. **రెడ్డిగూడెం :** సిఐటియు ఆధ్వర్యంలో ఆశా వర్కర్లు ప్రదర్శన నిర్వహించారు. అమర్ భవన్ నుంచి ప్రధాన సెంటర్ వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల అధ్యక్షులు కొండపల్లి పరమేశ్వరరావు, ఆశావర్కర్లు పాల్గొన్నారు. **వత్సవాయి :** దేశవ్యాప్త సమ్మె పిలుపులో భాగంగా సిఐటియు ఆధ్వర్యంలో కార్మికులు నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల కార్యదర్శి బి.రాము, ఆశ వర్కర్ల యూనియన్ నాయకురాలు గంగిపోగు నాగేశ్వరి, జి.ఉమా, సంగ పొంగు విమలమ్మ, ముఠా వర్కర్స్ యూనియన్ నాయకులు వై.వెంకటేశ్వర్లు, కిరణ్‌కుమారి, జానకి, సైదున్న సుజాత, ఆశా వర్కర్లు తదితరులు పాల్గొన్నారు. **కంచికచర్ల :** సిఐటియు ఆధ్వర్యంలో ఆయా రంగాల కార్మికులు నిరసన కార్యక్రమం చేపట్టారు. ఆశా వర్కర్లు, పంచాయతీ పారిశుధ్య కార్మికులు, రిక్షా, ఆటో తదితర రంగాల కార్మికులు ప్రధాన రహదారిపై నిరసన ప్రదర్శన చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు ఎం. సోమేశ్వరరావు, మండల అధ్యక్ష, కార్యదర్శులు పుల్లమ్మ, భూషణం, హకర్స్ యూనియన్ నాయకులు వెంకటేశ్వరరావు, పంచాయతీ యూనియన్ నాయకులు సుధాకర్, ఆశ వర్కర్స్, స్కూల్ శానిటేషన్ వర్కర్స్, గ్యాస్ డెలివరీ వర్కర్స్, ఆటో యూనియన్ నాయకులు నాగరాజు, ప్రభాకర్, మణి బాబు పాల్గొన్నారు. **ఇబ్రహీంపట్నం :** ఇబ్రహీంపట్నం రింగ్ సెంటర్లో ఆశాలు నిరసన ర్యాలీ నిర్వహించారు. ర్యాలీని ఉద్దేశించి సిఐటియు ఎన్టీఆర్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ సి హెచ్ శ్రీనివాస్ మాట్లాడారు. ఇబ్రహీంపట్నం మండల సిఐటియు కార్యదర్శి ఎం.మహేష్, ఆశాలు పాల్గొన్నారు. కొండపల్లి పారిశ్రామికవాడలో వర్షం సైతం లెక్కచేయకుండా కార్మికులు నిరసన వ్యక్తం చేశారు. కొండపల్లి హెచ్‌పీ గ్యాస్ ప్లాంట్ వద్ద జరిగిన నిరసన కార్యక్రమంలో సిఐటియు మండల కార్యదర్శి ఎం.మహేష్, హెచ్‌పి గ్యాస్ ప్లాంట్ కార్మికులు గోపి, ప్రసాద్, ఏరియా రాజు, స్వామి, గాంధీ, బాబు నాయక్, రమేష్, రాజేష్, సాంబయ్య తదితరులు పాల్గొన్నారు. సంయుక్త కిసాన్ మోర్చా, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కమిటీ ఇచ్చిన పిలుపులో భాగంగా ఎఐసిటియు, ఎఐకెఎఫ్ ఆధ్వర్యంలో ఇబ్రహీంపట్నం, కొండపల్లిలో నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర అధ్యక్షులు మర్రెడ్డి వెంకటరెడ్డి, ఎఐసిటియు రాష్ట్ర నాయకులు గొల్లపూడి.ప్రసాద్, యుఐఎఫ్ఐ రాష్ట్ర కన్వీనర్ కాసాని గణేష్ బాబు, ఏఐసిటియు నాయకులు లక్ష్మీనారాయణ, కొండపల్లి మండల కార్యదర్శి కలకోటి బసవయ్య, విద్యార్థి నాయకులు జాన్ బాబు పాల్గొన్నారు. **జి.కొండూరు :** కాంట్రాక్ట్, స్కీం వర్కర్లు నిరసన ర్యాలీ నిర్వహించారు. జి.కొండూరు ప్రధాన కూడలి నుండి తహశీల్దార్ కార్యాలయం వరకు ఆశా వర్కర్లు ర్యాలీ నిర్వహించారు. అనంతరం తహశీల్దార్ కార్యాలయంలో కాంట్రాక్టు వర్కర్‌కు వినతిపత్రం అందజేశారు. సిఐటియు జిల్లా ఉపాధ్యక్షురాలు సుప్రజ, ఆశ వర్కర్ జి.కొండూరు అధ్యక్షురాలు పాము సుజాత, సిపిఎం మండల మాజీ కార్యదర్శి పంది సాంబశివరావు, జి.కొండూరు సిపిఎం శాఖ కార్యదర్శి సుంకర ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు. **వీరులపాడు :** వీరులపాడు మండలం జుజ్జూరు గ్రామంలో సిఐటియు ఆధ్వర్యంలో వివిధ రంగాల్లో పనిచేస్తున్న కార్మికులు,ఆశ వర్కర్ల, మధ్యాహ్నం భోజనం ఏజెన్సీ నిర్వాహకులు, అంగన్వాడి కార్యకర్తలు, ర్యాలీ నిర్వహించారు. సిఐటియు మండల కార్యదర్శి లాల్ అహ్మద్ గౌస్, సాయమ్మ, తదితరులు కార్మికులు పాల్గొన్నారు. **విస్సన్నపేట :** విస్సన్నపేట గాంధీ బొమ్మ సెంటర్‌లో సిఐటియు, వ్యవసాయ కార్మిక సంఘం, కార్మిక సంఘాల ఆధ్వర్యంలో మంగళవారం నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమానికి ఆకుల శ్రీనివాసరావు అధ్యక్షత వహించారు. వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు విస్సంపల్లి నాగరాజు, కెవిపిఎస్ జిల్లా నాయకులు మేకల జ్ఞానరత్నం అంగన్వాడీ వర్కర్స్ యూనియన్ నాయకులు నిర్మల ఆశ వర్కర్ యూనియన్ అధ్యక్ష కార్యదర్శులు చిలకమ్మా జయశ్రీ సిఐటియు మండల మాజీ కార్యదర్శి తిరుపతమ్మ తాపీ వర్కర్ యూనియన్ మండల అధ్యక్షులు మర్రిబోయిన అప్పారావు సెక్రటరీ శ్రీనివాసరావు మురళీ గౌరవ అధ్యక్షులు గంజినబోయిన రాము జమలయ్య ప్రమీల నాగేశ్వరరావు పాల్గొన్నారు. **తిరువూరు :** కేంద్ర ప్రభుత్వ కార్మిక వ్యతిరేక విధానానికి వ్యతిరేకంగా సిఐటియు ఆధ్వర్యంలో వివిధ రంగాల కార్మికులు మంగళవారం తిరువూరు ఫ్యాక్టరీ సెంటర్‌లో నిరసన తెలిపారు. సిఐటియు నేతలు బి.వెంకటేశ్వరరావు, ఎస్‌వి భద్రం, పంతంగిన శ్రీనివాసరావు సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మేకల నాగేంద్ర ప్రసాద్, గుళ్లపల్లి వెంక టరత్నం, ఆకుల రవి, ఎస్.వెంకటేశ్వర్లు, పాల్గొన్నారు. **గంపలగూడెం :** కార్మికులకు హానిచేసే నాలుగు లేబర్ కోడ్‌లను వెంటనే రద్దు చేయాలని నిరసిస్తూ, గంపలగూడెంలో ర్యాలీ నిర్వహించారు. స్థానిక సిఐటియు కార్యాలయం నుండి తహశీల్దార్ కార్యాలయం వరకు జరిగినఈ ర్యాలీలో , ఆశా వర్కర్లు తహశీల్దార్ కార్యాలయం వద్ద ఆందోళన చేశారు. సిఐటియు మండల కార్యదర్శి జానపాటి వెంకటేశ్వరరావు తహశీల్దార్ వడ్డేశ్వరపు రాజకుమారికి సంబంధిత వివరాలతో కూడిన వినతిపత్రాన్ని అందజేశారు. రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు మద్దిరెడ్డి వెంకటరెడ్డి, కెవిపిఎస్ అధ్యక్షుడు మల్లవరపు కుటుంబరావు, కౌలు రైతుల సంఘం అధ్యక్షులు గువ్వల సీతారామిరెడ్డి, ఆశ వర్కర్ల ప్రతినిధులు చంద్రకళ, సుమలత, అరుణ లతోపాటు వివిధ గ్రామాల వర్కర్లు పాల్గొన్నారు. **జగ్గయ్యపేట :** పట్టణంలోని ఎన్టీఆర్ సర్కిల్ నుండి కమల సెంటర్ మీదుగా బలుసుపాడు రోడ్డు నుండి తహశీల్దార్ కార్యాలయం వరకు దేశ వ్యాప్త పిలుపులో భాగంగా మండల సిఐటియు ఆధ్వర్యంలో నిరసన, ధర్నా కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా తహశీల్దార్ కార్యాలయం ముందు బైఠాయించి లేబర్ కోడ్‌లకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. సిఐటియు మండల గౌరవ అధ్యక్షురాలు సోమోజు నాగమణి మాట్లాడారు. ఆశ వర్కర్లు, మధ్యాహ్న భోజన, అంగన్వాడీ, పంచాయతీ, ప్రభుత్వ హాస్పిటల్ పారిశుధ్య కార్మికులు పాల్గొన్నారు.

జగ్గయ్యపేటలో తహశీల్దార్ కార్యాలయం ఎదుట బైటాయించి నిరసన తెలుపుతున్న కార్మికులు

ఇబ్రహీంపట్నంలో...

మైలవరంలో...

జి.కొండూరులో...

గంపలగూడెంలో...

తిరువూరులో...

రెడ్డిగూడెంలో...

విస్సన్నపేటలో...

వత్సవాయిలో...

వీరులపాడులో...

నందిగామలో...

నేడు యోగా డే వేడుకలు

మాట్లాడుతున్న ఇన్చార్జి కలెక్టర్ గీతాంజలి శర్మ

ప్రజాశక్తి-కలెక్టరేట్ (కృష్ణా): యోగ ప్రాముఖ్యతను తెలియజేసేలా యోగాంధ్ర కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని ప్రతి ఒక్కరూ ఈ కార్యక్రమంలో భాగస్వామ్యం కావాలని జిల్లా ఇన్చార్జ్ కలెక్టర్ గీతాంజలిశర్మ కోరారు. మంగళవారం కలెక్టరేట్లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్లో జిల్లా ఇన్చార్జి కలెక్టర్ యోగాంధ్ర కార్యక్రమ నిర్వహణపై వివిధ శాఖల జిల్లా అధికారులతో చర్చించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఈ నెల 21 నుంచి జూన్ 21 వరకు యోగ ప్రాముఖ్యతను తెలియజేసేలా యోగాంధ్ర కార్యక్రమాలను నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వం ఆదేశించినట్లు తెలిపారు. ఈ నేపథ్యంలో జిల్లా స్థాయి యోగాంధ్ర కార్యక్రమాన్ని నగరంలో నిర్వహిస్తున్నామని, బుధవారం ఉదయం నగరంలో ర్యాలీ, అనంతరం బ్యాట్మెంటన్ కోర్టు ఇండోర్ స్టేడియంలో కార్యక్రమం ప్రారంభిస్తామని, ముగింపు కార్యక్రమం మంగినపూడి బీచ్ లేదా పోలీస్ పెరేడ్ గ్రౌండ్లో నిర్వహిస్తామన్నారు. ఈ కార్యక్రమం నిర్వహణకు సంబంధించి జిల్లా, మండల, గ్రామ స్థాయిల్లో కమిటీలను ఏర్పాటు చేసి ప్రతిరోజూ యోగా కార్యక్రమాలను నిర్వహించాలని ఇప్పటికే రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసిందని, ఆ ప్రకారం కార్యక్రమం సజావుగా నిర్వహించేలా సమన్వయం చేసుకుంటూ సంబంధిత అధికారులు అవసరమైన చర్యలు తీసుకోవాలని సూచించారు. జిల్లా, మండల, గ్రామస్థాయి యోగాంధ్ర కార్యక్రమాలలో యోగాభ్యాసాలు వేయించేందుకు నైపుణ్యం కలిగిన శిక్షకులను 26 మండలాలకు గుర్తించాలన్నారు. జూన్ మాసంలో పాఠశాలలు, కళాశాలల పునప్రారంభం తర్వాత అక్కడ కూడా కార్యక్రమాలను నిర్వహిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ, ప్రైవేటు సంస్థలను భాగస్వామ్యం చేయాలని ఈ సందర్భంగా సూచించారు. డిఆర్ఓ కె చంద్రశేఖర రావు మాట్లాడుతూ ఉదయం 6:30 గంటలకు నగరంలోని సాయిబాబా గుడి నుంచి ర్యాలీగా బయలుదేరి జిల్లాకోర్టు సమీపంలోని బ్యాడ్మింటన్ కోర్టు ఇండోర్ స్టేడియంలో యోగాంధ్ర కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందన్నారు. ర్యాలీకి సంబంధించిన జెండాలు, బ్యానర్లు సిద్ధం చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు. ఈ సమావేశంలో కె.ఆర్.ఆర్.సి డిప్యూటీ కలెక్టర్ శ్రీదేవి, జిల్లా క్రీడాప్రాధికార సంస్థ అధికారిణి ఝాన్సీ లక్ష్మి, నగర మున్సిపల్ కమిషనర్ బాపిరాజు, జెడ్పీ డిప్యూటీ సీఈవో ఆనంద్ కుమార్, జిల్లా విద్యాశాఖ అధికారి పీవీజే రామారావు తదితర శాఖాధికారులు పాల్గొన్నారు.

ముగ్గురు కానిస్టేబుళ్లు బదిలీ

ప్రజాశక్తి- తాడేపల్లి

ప్రభుత్వ ఉద్యోగ స్తులకు బదిలీలు మాము లేనని మంగళగిరి డిఎస్పి స్వేచ్ఛ మురళీకృష్ణ తెలిపారు. తాడేపల్లి పోలీస్ స్టేషన్లో విధులు నిర్వహిస్తున్న ఇద్దరు హెడ్ కానిస్టేబుల్స్, మహిళా కానిస్టేబుల్ బదిలీపై వెళ్తున్న సందర్భంగా ముగ్గురిని ఘనంగా సన్మానించారు. ఎక్కడ విధులు నిర్వర్తించిన చట్టానికి లోబడి పని చేయాలని సూచించారు. కార్యక్రమంలో తాడేపల్లి సిఐ బత్తుల కళ్యాణ రాజు, ఎస్సైలు ప్రతాప్ కుమార్, ఎస్ కే ఖాజావలి, జె శ్రీనివాసరావు, సిబ్బంది పాల్గొన్నారు.

168 రోజుకు ఎసిసి కార్మికుల దీక్షలు

ప్రజాశక్తి - తాడేపల్లి

చట్ట ప్రకారం తమకు న్యాయంగా రావలసిన బకాయిల కోసం ఎసిసి సిమెంట్ ఫ్యాక్టరీ కార్మికులు చేస్తున్న రిలే దీక్షలు మంగళవారం నాటికి 168 రోజుకు చేరు కున్నాయి. దీక్షలో టీ దుర్గ భవాని, వై రమాదేవి, ఎం శివకుమారి, ఎస్ కే ఇమాంబి, ఈ చారమ్మ కూర్చున్నారు. దీక్షలను యూనియన్ నాయకులు కూరపాటి స్టీవెన్, వై సాంబయ్య, తుపాకుల నాగేశ్వరరావు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ న్యాయస్థానాల తీర్పు ను గౌరవించైనా ప్రభుత్వాలు కార్మికుల సమస్యను పరిష్క రించాలని కోరారు. ప్రభుత్వానికి పైసా ఖర్చు లేకుండా 360 కుటుంబాలకు న్యాయం చేసిన వారు అవుతారని, చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్కే కాసిం, ఎం గురవయ్య, డి నాగేశ్వరరావు, సుభాని, ఎండి ఇస్మాయిల్, ఆర్ ఇస్మాయిల్ తదితరులు పాల్గొన్నారు.

డేంజర్ జోన్లు... నిత్యం ప్రమాదాలు

ప్రజాశక్తి-గన్నవరం

గన్నవరం మండలంలోని కేసరపల్లి నుంచి చిన ఆవుటపల్లి ఆసుపత్రి వరకు ఉన్న ఏడు కిలో మీటర్ల పరిధిలో జాతీయ రహదారిపై తరుచూ ప్రమాదాలు జరుగుతూనే ఉన్నాయి. ఈ ఏడాది కనీసం పది మంది ప్రమాదాలకు గురై మృతిచెందారు. 30మంది గాయ పడ్డతారు. కేసరపల్లి వద్ద ఉన్న రెండు క్రాసింగ్ల వద్ద నెలకో ప్రమాదం జరుగుతుంది. రహదారి నెత్తురోడుతోంది. ద్విచక్ర వాహనాల వారు రోడ్డు దాటేందుకు ప్రయత్నిస్తుండగా వేగంగా వస్తున్న వాహనాలు ఢీ కొడుతున్నాయి. ఇలాంటి సంఘటనలు పది వరకూ జరిగ్గా, నలుగురు మతి చెందారు. ఆర్టీసి బస్సులు స్పీడ్గా రహదారి క్రాస్ చేయటంతో తరుచూ ప్రమాదాలు జరుగుతున్నాయి. ఆదమరిచి రోడ్డు దాటితే అంతే సంగతులు. ప్రాణాలు గాలిలో కలిసి పోతాయి. అదే విధంగా విమానాశ్రయం ఎదురుగా నిత్యం ప్రమాదాలు జరుగుతుంటాయి. ఈఏడాది ఇక్కడ జరిగిన రోడ్డు ప్రమాదాల్లో ఇద్దరు మరణించారు. పది మంది గాయపడ్డారు. ఇక్కడ ఆర్టీఓ కార్యాలయం ఉండటంతో వాహనాలు రోడ్డు ప్రక్కన నిలిపేస్తున్నారు. ఫలితంగా కొన్నిసార్లు వాహనాలు ఢీ కొంటున్నాయి. కొత్తపేట వద్ద ప్రమాదం జరిగిందో ప్రాణం పోవాల్సిందే . ఊర చెరువు నుంచి వస్తున్న క్వారీ లారీలు, రోడ్డుపై వేగంగా వచ్చే లారీలు రహదారి దాటుతు న్న వారిని ఢీ కొడుతున్నాయి. నలుగురు మణించిన సంఘటనలు జరిగాయి. గాయపడిన వారి సంగతి సరేసరి. జనకూడలి ప్రాతంకావటంతో విద్యుత్ దీపాలు వేయించాలని కోరినా అధికారు లు పట్టించుకోవటం లేదు. ఇపుడు కొత్తగా ఒక స్కూలు పెట్టడంతో పిల్లలు వందల సంఖ్యలో వ స్తున్నారు. ఎప్పుడేం జరుగుతుందోనని తల్లిదండ్రులు ఆందోళన చెందుతున్నారు. ట్రాఫిక్ సిగ్నల్ ఏర్పాటు చేయాల్సిన అవసం తక్షణంగా ఉంది. గాంధీబొమ్మ సెంటర్, వెంకటేశ్వరా థియేటర్ సెంటర్, బస్టాండ్ సెంటర్లు డేంజర్ జోన్లు అని చెప్పాలి. తరచూ ఇక్కడ ఏదొక ప్రమాదం జర గుతూనే ఉంటుంది. గత రెండు నెలల కాలంలో పది ప్రమాదాలు జరిగాయి. వీటిలో 14 మంది గాయపడ్డారు. పోలీసు స్టేషన్కి వెళ్లింది ఇద్దరే. అందరూ రాజీలు చేసుకుని సర్దుకుంటున్నా రు. పోలీసులను ఏర్పాటు చేసి ట్రాఫిక్ కంట్రోలు చేస్తే గానీ ప్రమాదాలు తగ్గవు. గన్నవరం పో లీసు స్టేషన్లో సిబ్బంది తక్కువగా ఉండటంతో ట్రాఫిక్ కంట్రోల్ చేసే పరిస్థితి లేదు, అపుడపం మా సిఐ, ఎస్ఐలు రహదారి మధ్యలో నిలబడి హడావుడి చేస్తుంటారు. ప్రమాదాలు జరిగే సెంటర్లలో ట్రాఫిక్ సిగ్నల్స్ పెడితే చాలా వరకు ప్రమాదాలు తగ్గుతాయని స్థానికులు చెబుతున్నారు. పోలీసులు నిధులు లేవని వదిలేశారు. ఉడా అధికారులు లైట్లు వేస్తామని చెప్పారేగానీ చేయలేదు. ఆపని చేయాలంటే కొంత పంచాయతీ నుం చి నిధులు చెల్లించాలని అధికారులు నిబంధన పెట్టడంతో వాటి ఏర్పాటు ఎవ్వరూ ముందుకు రావటం లేదు. ప్రమాదాలు యధాతందంగా జరిగిపోతున్నాయి. ఇప్పటికైనా సంబంధిత అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

నిబంధనలు పాటించకుంటే కఠిన చర్యలు

ప్రజాశక్తి - మంగళగిరి : ద్విచక్ర వాహన చోదకులు, నాలుగు చక్రాల వాహనాలలో ప్రయాణం చేసే వారు విధిగా రోడ్డు భద్రత నిబంధనలను పాటించాలని మంగళగిరి పట్టణ ఎస్సై రవీంద్ర నాయక్ సూచించారు. నిబంధనలను అతిక్రమిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. పెండింగ్లో ఉన్న వాహన చలానాలను వసూలు చేసేందుకు పట్టణ ఎస్ఐ రవీంద్ర నాయక్ ఆధ్వర్యంలో పోలీస్ సిబ్బంది పాత బస్టాండ్ సెంటర్లో మంగళవారం సాయంత్రం స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ, రోడ్డు భద్రత నిబంధనలను పాటించకుండా రాకపోకలు సాగించిన వారికి చలానాలు వసూలు చేసేందుకు స్పెషల్ డ్రైవ్ చేపట్టినట్లు తెలిపారు. ఇటీవల జరిగిన, జరుగుతున్న రోడ్డు ప్రమాదాల్లో అనేక మంది కేవలం నిబంధనలు పాటించకపోవడం కారణంగానే ప్రాణాలను విడిచారని ఆయన అన్నారు. ద్విచక్ర వాహనంపై ప్రయాణం చేసే వారు హెల్మెట్ ధరించాలని, నాలుగు చక్రాల వాహనాలలో వెళ్లేవారు సీటు బెల్టు విధిగా ధరించాలని సూచించారు. ప్రతి రోజు సాయంత్రం స్పెషల్ డ్రైవ్ నిర్వహిస్తామని పేర్కొన్నారు. పరిమితికి మించిన వేగం తో వెళ్లకూడదని అన్నారు.

పంచాయతీల ఆదాయం పెంపునకు కృషి

మాట్లాడుతున్న డిపిఒ అరుణ

ప్రజాశక్తి-కలెక్టరేట్ (కృష్ణా): కృష్ణాజిల్లాలో పంచాయతీల ఆదాయ వనరుల పెంపుకు కృషి చేసి, గ్రామాల అభివృద్ధికి తోడ్పడాలని జిల్లా పంచాయతీ అధికారి డా.జే అరుణ సూచించారు. మంగళవారం కలెక్టరేట్ సమావేశాల్లో జిల్లాలోని పంచాయతీ విస్తరణ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పంచాయతీల పరిధిలో నిర్మిస్తున్న నూతన భవనాలు అలాగే నిర్మించిన భవనాలకు పన్నులు కరెక్ట్ గా నిర్ధారించారా లేదా సరిచూసుకోవాలన్నారు. రెండు వేల చదరపు అడుగుల దాటిన ప్రతి భవన నిర్మాణాన్ని పునః పరిశీలించి అన్ని సక్రమంగా ఉన్నాయా లేదా పరిశీలించాలన్నారు. అలాగే వారికున్న భవన సముదాయాలు ప్రకారం పన్నులు చెల్లిస్తున్నారా అంతకంటే తక్కువ చెల్లిస్తున్నారా సరి చూడాల్సిన బాధ్యత పంచాయతీ విస్తరణ అధికారులపై ఉందన్నారు. అలాగే రోడ్ల పక్కన ఉన్న షాపులు లాంటివి కూడా మరోసారి పరిశీలించి పన్నులు సక్రమంగా చెల్లిస్తున్నది లేనిది క్రాస్ చెక్ చేయాలని తద్వారా పంచాయతీ ఆదాయ వనరులు పెంపుకు కషి చేయాలని సూచించారు. అలాగే సిబ్బంది సమన్వయ కషితో ఐ వి ఆర్ ఎస్ సర్వేలో రాష్ట్రంలో కష్ణాజిల్లా ప్రథమ స్థానంలో నిలపగలిగామన్నారు. అలాగే ఇంటింటికీ చెత్త సేకరించడంలో కూడా కష్ణా జిల్లా రాష్ట్రంలో ఉన్నత స్థానంలో నిలపగలిగామన్నారు. అలాగే ప్రతి ఇంటిని ఇంటి యజమాని ఆధార్ కార్డు తో అనుసంధానం చేయాలని తద్వారా ఆ యజమానికి మరెక్కడైనా ఏ రకమైన భవనాలు గాని భూములు ఉన్నాయనేది తెలుస్తుందని దీనివల్ల కూడా పంచాయతీ ఆదాయ వనరులు పెంపుకు అవకాశం ఉంటుందన్నారు. అలాగే స్వర్ణ పంచాయతీ లో బాగంగా ప్రజల వద్ద నుండి వసూలు చేసిన పన్నుల నగదును ఆన్ లైన్ ద్వారా చెల్లించేలా చూడాలని ఆదేశించారు. ఈ ప్రక్రియ వల్ల నిధులు దుర్వినియోగం అవ్వకుండా నేరుగా ప్రభుత్వ ఖాతాకు జమ అవుతాయన్నారు. ఈ సమావేశంలో గుడివాడ డివిజనల్ పంచాయతీ అధికారి సంపత్ కుమారి, జిల్లా పంచాయతీ శాఖ పరిపాలనధికారి సీతారామయ్య, జిల్లాలోని పంచాయతీ విస్తరణ అధికారులు పాల్గొన్నారు.

పేదలకు టిడిపి అండ : కొల్లు

ప్రజాశక్తి-గన్నవరం: బడుగు బలహీన వర్గాలకు టిడిపి అండగా ఉంటుందని ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర అన్నారు. మంగళవారం ప్రభుత్వ విప్ గన్నవరం నియోజకవర్గ శాసనసభ్యులు యార్లగడ్డ వెంకట్రావు ఆధ్వర్యంలో గన్నవరంలోని ఏబి కన్వెన్షన్ హాల్లో గన్నవరం నియోజకవర్గ పరిశీలకులు వడ్రాణం హరిబాబు అధ్యక్షతన మినీ మహానాడు నిర్వహించారు. ముఖ్య అతిథులుగా జిల్లా ఇన్చార్జి మంత్రి వాసంశెట్టి సుభాష్, ఏపీఎస్ఆర్టీసీ చైర్మన్ కొనకళ్ల నారాయణరావు పాల్గొన్నారు. ముందుగా టిడిపి వ్యవస్థాపక అధ్యక్షులు నందమూరి తారక రామారావు ప్రతిమకు పుష్పాంజలి ఘటించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. మంత్రి రవీంద్ర మాట్లాడుతూ..మల్లవల్లి పారిశ్రామిక కారిడార్కు ఎక్కువ పరిశ్రమలు తరలివచ్చి అభివృద్ధి చేసేందుకు వీలుగా భూమి ధరలను గణనీయంగా తగ్గించి పారిశ్రామికవేత్తలకు భూమిని కేటాయించేందుకు వీలుగా పాలసీ రూపొందించిన ఘనత చంద్రబాబుది అన్నారు. పోలవరం కుడికాలువ 137వ కి.మీ వద్ద బండారగూడెం నుండి ఏలూరు కాలువ 36వ కి.మీ కు గోదావరి జలాలను తీసుకువచ్చే లింక్ ఛానల్కు సవరించిన అంచనాల ప్రకారం 32 కోట్ల నిధులను మంజూరు చేయాలని, గన్నవరం అంతర్జాతీయ విమానాశ్రయానికి ఎదురుగా ఉన్న సుమారు 12.50 ఎకరాల్లో అతిపెద్ద కన్వెన్షన్ సెంటర్ నిర్మాణం చేపట్టేందుకు నిధులు కేటాయించాలని ఎమ్మెల్యే కోరినట్లు తెలిపారు. ప్రభుత్వ విప్ గన్నవరం నియోజకవర్గ శాసనసభ్యులు యార్లగడ్డ వెంకట్రావు మాట్లాడుతూ గన్నవరం నియోజకవర్గంలో తిరుగులేని శక్తిగా టిడిపిని గ్రామస్థాయిలో పటిష్టం చేస్తున్నామని, కష్టపడి పనిచేసిన పార్టీ కార్యకర్తలకు అండగా ఉంటామని తెలిపారు. ప్రజా సమస్యలను పరిష్కరించడమే లక్ష్యంగా పనిచేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో దొంతు చిన్న, గూడవల్లి నరసింహారావు, మూల్పూరి సాయి కళ్యాణి, బొప్పన హరికృష్ణ, కొండేటి వెంకటేశ్వరరావు, కోనేరు నాగేంద్రబాబు, గుండపనేని ఉమా వరప్రసాద్, వేములపల్లి శ్రీనివాసరావు, ఆళ్ల వెంకట గోపాలకృష్ణారావు పాల్గొన్నారు.

కౌలు రైతులకు సాగు హక్కు పత్రాలు

ప్రజాశక్తి-ఘంటసాల: కౌలు రైతులందరికీ పంట సాగుదారు హక్కు పత్రం అందిస్తామని ఘంటసాల మండల తహసీల్దార్ బి.విజయ ప్రసాద్ అన్నారు. ఘంటసాల మండలం కొడాలి రైతు సేవా కేంద్రంలో రెవెన్యూ, వ్యవసాయ శాఖల సంయుక్త ఆధ్వర్యంలో కౌలు రైతులకు, యజమానులకు పంట సాగుదారు హక్క పత్రం (సీసీఆర్సీ)పై అవగాహన సదస్సు మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ విజయ ప్రసాద్ మాట్లాడుతూ ఈ ఏడాది ఘంటసాల మండలంలో 2650 మందికి పంట సాగుదారు హక్కు పత్రాలు జారీ చేసేలా లక్ష్యంగా పెట్టుకున్నామన్నారు. సీసీఆర్సీ కార్డులు కేవలం 11 నెలలు మాత్రమే పని చేస్తాయని, భూమి యజమానులకు, పంటసాగు చేసే కౌలుదారు ఇరువురూ ఇబ్బంది లేని విధంగా పటిష్టమైన చట్టం ద్వారా కౌలు గుర్తింపు కార్డులు అందించడం జరుగుతుందన్నారు. సీసీఆర్సీ కార్డులు తీసుకోవాల్సిన కౌలు రైతులు సాగు చేసే భూమి వివరాలతో పాటు కౌలుదారు ఆధార్కార్డు, రెండు పాస్పోర్టు సైజు ఫొటోలతో సంబందిత గ్రామ వీఆర్వోను సంప్రదించాలని తహసీల్దార్ విజయప్రసాద్ తెలిపారు. మండల వ్యవసాయ శాఖ అధికారి కె.మురళీకృష్ణ మాట్లాడుతూ సాగు చేసే కౌలు రైతులు వ్యవసాయ శాఖ ద్వారా రాయితీ పై విత్తనాలు, ఈ క్రాఫ్ బుకింగ్, పంట నష్టాలు, పంటల భీమా, వ్యవసాయ యాంత్రీకరణ, పంట రుణాలు, తదితర పథకాలకు పంటసాగు హక్కు పత్రం ప్రామాణికంగా తీసుకుంటారని చెప్పారు. కావునా కౌలు చేసే ప్రతి రైతు సీసీఆర్సీ కార్డులు పొందాలని ఏవో మురళీకృష్ణ సూచించారు. ఈ కార్యక్రమంలో వీఏఏ వి.వెంకటలక్ష్మి పాల్గొన్నారు.

ఒలింపిక్ పతకం సాధనే లక్ష్యంగా ఉండాలి : కలెక్టర్ లక్ష్మీశ

ప్రజాశక్తి - ఎడ్యుకేషన్ : విలువిద్యలో క్రీడాకారులకు మరింత నైపుణ్యాలను అందించి.. వచ్చే ఒలింపిక్ క్రీడల్లో వోల్గా ఆర్చరీ అకాడమీలో శిక్షణ పొందిన క్రీడాకారులు పతకాన్ని సాధించడమే లక్ష్యంగా శిక్షణ అందించిన అమరావతి బోటింగ్ క్లబ్ ప్రతినిధులను అభినందిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ డాక్టర్ జి.లక్ష్మీశ అన్నారు. మంగళవారం కలెక్టరేట్లో వోల్గా ఆర్చరీ అకాడమీకి రూ.1.16 లక్షల విలువైన ఆర్చరీ ఉపకరణాలను అమరావతి బోటింగ్ క్లబ్ ప్రతినిధులు కలెక్టర్ లక్ష్మీశ చేతులమీదుగా అందించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మనదగ్గర ప్రతిభ ఉన్న విలువిద్య క్రీడాకారులు ఎంతోమంది ఉన్నారని, వారికి మరింత నాణ్యమైన శిక్షణ అందిస్తే ఒలింపిక్‌తో పాటు వివిధ అంతర్జాతీయస్థాయి పోటీల్లోనూ రాణించే సత్తా ఉందని అన్నారు. ఈ నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా అమలుచేస్తున్న పి4 విధానాన్ని స్ఫూర్తిగా తీసుకొని వోల్గా ఆర్చరీ అకాడమీకి అమరావతి బోటింగ్ క్లబ్ మార్గదర్శిగా సహాయం అందించినట్లు తెలిపారు. ఆర్చరీ అకాడమీ ఎలాంటి లాభాపేక్ష లేకుండా శిక్షణ అందిస్తూ మట్టిలోని మాణిక్యాలను వెలికితీస్తోందని. ఈ నేపథ్యంలో

ఉపకరణాలు అందజేస్తున్న కలెక్టర్ లక్ష్మీశ

బంగారు కుటుంబమైన అకాడమీకి సహాయమందించేందుకు బోటింగ్ క్లబ్ ముందుకొచ్చినట్లు కలెక్టర్ లక్ష్మీశ వివరించారు. కార్యక్రమంలో అమరావతి బోటింగ్ క్లబ్ (ఏబీసీ) సిఇఒ తరుణ్ కాకాని, వోల్గా ఆర్చరీ అకాడమీ చీఫ్ కోచ్ చెరుకూరి సత్యనారాయణ, ఆర్చరీ నేషనల్ కమిటీ సభ్యులు బీవీ రమణ, జిల్లా ట్రెజరర్ జి.ప్రేమ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

11న రెడ్‌క్రాస్ సొసైటీ సమావేశం

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ (ఐఆర్‌సిఎస్) జిల్లా బ్రాంచ్ వార్షిక సర్వసభ్య సమావేశం జూన్ 11వ తేదీ ఉదయం 11 గంటలకు జిల్లా కలెక్టరేట్‌లోని పింగళి వెంకయ్య సమావేశ మందిరంలో నిర్వహించనున్నట్లు ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా బ్రాంచ్ అధ్యక్షులు, జిల్లా కలెక్టర్ డాక్టర్ జి.లక్ష్మీశ ఒక ప్రకటనలో తెలిపారు. సమావేశంలో ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ కమిటీ నియమాలు 2017ను అనుసరించి జిల్లా బ్రాంచ్ మేనేజింగ్ కమిటీ సభ్యులను అనగా చైర్మన్, వైస్ చైర్మన్, కోశాధికారి, ఇతర కమిటీ సభ్యులను ఎన్నుకోనున్నట్లు తెలిపారు. రెడ్ క్రాస్ సభ్యులు (పోషకులు/వైస్‌-పోషకులు/లైఫ్ సభ్యులు/లైఫ్ అసోసియేట్లు) తప్పనిసరిగా ఈ సమావేశానికి హాజరు కావాలని కోరామని లక్ష్మీశ తెలిపారు.

క్రికెట్ ఆడుతున్నఎంపి కేశినేని శివనాథ్

ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్ శిక్షణా శిబిరం సందర్శన

ప్రజాశక్తి - జగ్గయ్యపేట : పట్టణంలోని ప్రభుత్వ బాయ్స్ హైస్కూల్ మైదానంలోని ఆంధ్రా క్రికెట్ అసోసియేషన్ శిక్షణ శిబిరాన్ని ఎంపి కేశినేని శివనాథ్, ఎంఎల్ఎ శ్రీరాం రాజగోపాల్ సందర్శించారు. గ్రౌండ్‌లో గ్రాస్ కటింగ్ చేసే లెటెస్ట్ మిషన్‌ను ఎంపి కేశినేని శివనాథ్ (చిన్ని), ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ ప్రారంభించారు. గ్రౌండ్‌లో శిక్షణ పొందే క్రికెట్ క్రీడాకారులకు కావాల్సిన కనీస సదుపాయాలు, వసతులు కల్పిస్తానని హామీ ఇచ్చిన ఇచ్చారు. ఎంపి కేశినేని శివనాథ్ (చిన్ని), ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ సరదాగా కాసేపు ఆడారు. ఈ కార్యక్రమంలో చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర, మున్సిపల్ కమిషనర్ ఎం.రామ్మోహన్, టిడిపి పట్టణ ప్రధాన కార్యదర్శి మైనేని రాధా, కౌన్సిలర్లు కన్నెబోయిన రామలక్ష్మి, గొట్టె నాగరాజు, వెదులాపురం సైదేశ్వరరావు, జోజి లతో పాటు ఇతర నాయకులు పాల్గొన్నారు.

క్షతగాత్రులు

రెండు బైక్‌లు ఢీకొని ఐదుగురికి గాయాలు

ప్రజాశక్తి - జగ్గయ్యపేట : రెండు బైకులు ఢీకొన్న సంఘటనలో ఐదుగురు గాయపడిన సంఘటన మండలంలోని గౌరవరం గ్రామ సమీపంలో మోడల్ కాలనీ వద్ద 65 నెంబర్ జాతీయ రహదారిపై మంగళవారం జరిగింది. సేకరించిన సమాచారం మేరకు వత్సవాయి మండలం భీమవరం గ్రామానికి చెందిన భువనగిరి ముక్కంటి, ఆయన కుమార్తె గూడవు వెంకట నరసమ్మ, మనవళ్లు యశ్వంత్, విష్ణువర్ధన్‌లు జగ్గయ్యపేట మండలం పోచంపల్లి గ్రామం నుండి స్వగ్రామం భీమవరం టివిఎస్‌పై వెళ్తున్నారు. గౌరవరం గ్రామ సమీపంలోని మోడల్ కాలనీ వద్ద 65వ నెంబర్ జాతీయ రహదారిపై చందర్లపాడు మండలం కొట్లపాడు గ్రామానికి చెందిన భూదిరి వెంకటేశ్వరరావు ఎదురుగా బైకుపై వస్తూ టీవీఎస్‌ని ఢీకొట్టాడు. ఈ ప్రమాదంలో టివిఎస్‌పై ఉన్న నలుగురు, బైకుపై ఉన్న వెంకటేశ్వర్లు గాయపడ్డారు. క్షతగాత్రులకు 65 నెంబర్ జాతీయ రహదారి అంబులెన్స్ ద్వారా జగ్గయ్యపేట ప్రభుత్వ ఆస్పత్రికి తరలించి చికిత్స చేయిస్తున్నారు.

ప్రైవేటు ట్రావెల్స్ బస్సు బోల్తా

ప్రజాశక్తి - వత్సవాయి : మండలంలోని భీమవరం పరిధిలో కొంగర మల్లయ్య గట్టు వద్ద హైదరాబాదు నుంచి విశాఖపట్నం వెళ్తున్న ప్రైవేటు బస్సు అదుపుతప్పి బోల్తా పడింది. స్థానికుల సమాచారం మేరకు హైదరాబాద్ నుంచి విజయవాడ వస్తున్న క్రమంలో బస్సు జాతీయ రహదారిపై కొంగర మల్లయ్య గట్టు దాటాక సాయిబాబా గుడి సమీపంలో లారీని తప్పించబోయి అదుపుతప్పి పక్కకు ఒరిగిపోయింది. దీంతో బస్సులోని ప్రయాణికులు వెంటనే దిగడంతో ఎవరికి గాయాలవలేదు.

గ్రంథాలయ కార్యశాల ప్రారంభం

ప్రజాశక్తి - ఎడ్యుకేషన్ : నిత్య పుస్తక పఠనం ద్వారా పిల్లల్లో వ్యక్తిత్వ, మానసిక వికాసం పెంపొందుతాయని, ఖాళీ సమయం, సెలవు రోజుల్లో వథా చేయకుండా దగ్గరలో ఉన్న గ్రంథాలయాలకు వెళ్లి చదువుకుంటూ కొత్త కొత్త విషయాలు తెలుసుకోవాలని రాష్ట్ర గ్రంథాలయ సంస్థ సంచాలకులు ఎ.కృష్ణ మోహన్ సూచించారు. విజయవాడ బుక్ ఫెస్టివల్ సొసైటీ, గ్రంథాలయ పునర్వికాస ఉద్యమ వేదిక, స్వేచ్ఛ ఆంధ్ర సంయుక్త ఆధ్వర్యంలో మంగళవారం ఏర్పాటు చేసిన గ్రంథాలయ కార్యశాల (వర్క్‌షాప్)ను కృష్ణమోహన్ ముఖ్య వక్తగా పాల్గొని ప్రారంభించారు. పదిహేను రోజులు పాటు కొనసాగే ఈ కార్యశాల ప్రారంభ సభలో ఆయన మాట్లాడుతూ గ్రంథాలయాల కోసం ప్రత్యేకంగా ఒక వెబ్ సైట్‌ను ప్రారంభిస్తున్నామని అన్నారు. రాష్ట్రంలోని అన్ని గ్రంథాలయాల్లో ఇలాంటి కార్యక్రమాలు జరుగుతున్నాయని, ప్రతి తల్లిదండ్రులు వారి పిల్లల్ని ప్రోత్సహించాలని, విద్యార్థి లోకం సద్వినియోగ పర్చుకోవాలని అన్నారు. ఈ సందర్భంగా వెలువరించిన 'పిల్లల రాకూరి' పుస్తకాన్ని ఆయన ఆవిష్కరించారు. బుక్ ఫెస్టివల్ సొసైటీ అధ్యక్షులు మనోహర్ నాయుడు అధ్యక్షతన జరిగిన సభలో గ్రంథాలయ పునర్వికాస ఉద్యమ వేదిక రాష్ట్ర కన్వీనర్ వల్లూరు శివప్రసాద్ మాట్లాడుతూ గ్రంథాలయాల వికాసం కోసం రాష్ట్ర

పిల్లల రాకూరి పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న వక్తలు

వ్యాప్తంగా ఒక ఉద్యమంగా చేపట్టిన కార్యక్రమాలు వివరించారు. ప్రచురణ కర్తల సంఘం గౌరవ అధ్యక్షులు పల్లవి వెంకట నారాయణ మాట్లాడుతూ ప్రచురణ రంగంలో ఉన్న ఇబ్బందుల్ని కృష్ణమోహన్ దృష్టికి తీసుకువెళ్లారు. కార్యక్రమంలో కార్యశాల కన్వీనర్ గోళ్ళ నారాయణరావు, సొసైటీ కార్యదర్శి లక్ష్మయ్య, అరసం జాతీయ అధ్యక్షులు పెనుగొండ లక్ష్మీనారాయణ, రెహమాన్, సాహితి లక్ష్మి, అరసం అరుణకుమార్ జేపీ ప్రసాద్, నవరత్న రవి, సుబ్బరామయ్య, శైలజా మూర్తి, నాగిరెడ్డి, నవసాహితి రవి తదితరులు పాల్గొన్నారు.

టొయోటా సమ్మర్ సెలబ్రేషన్

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : ఈ సీజన్ కోసం తమ మెగా సమ్మర్ సెలబ్రేషన్‌ను టొయోటా ప్రారంభించిందని సంస్థ ప్రతినిధి యు.రాజశేఖర్ ఒక ప్రకటనలో తెలిపారు. నగరంలోని అధీకృత టొయోటా డీలర్‌షిప్‌లలో అందుబాటులో ఉంటుందన్నారు. కొత్త కారు కొనడం, ఉన్న కార్లకు సర్వీసింగ్ చేయడం, సర్టిఫైడ్ యూజ్డ్ కార్లను గుర్తించటం లేదా వాహన ఉపకరణాలను అప్‌గ్రేడ్ చేయడం, ఆకర్షణీయమైన డీల్‌ను పొందటం దీనితో సాధ్యమవుతుందని తెలిపారు. మెగా సమ్మర్ సెలబ్రేషన్‌లో భాగంగా తమ కస్టమర్-ఫస్ట్ సిద్ధాంతానికి కట్టుబడి, వేసవి నెలల్లో కొత్త టొయోటా కార్లు, టొయోటా కార్ సర్వీస్, ఉపయోగించిన కార్ల కొనుగోలుపై కస్టమర్లకు విలువను అందించడం ఈ ప్రచారం లక్ష్యం అని అన్నారు. ఈ మెగా సమ్మర్ సెలబ్రేషన్ టయోటా అధీకృత డీలర్‌షిప్‌లలో అందుబాటులో ఉందని తెలిపారు.

మినీ వ్యాన్ మోటార్ ట్రాన్స్‌పోర్ట్ యూనియన్ సదస్సు

ప్రజాశక్తి - ఇబ్రహీంపట్నం : ఆంధ్రప్రదేశ్ మినీ వ్యాన్ మోటార్ ట్రాన్స్‌పోర్ట్ యూనియన్ రాష్ట్ర సదస్సు ఇబ్రహీంపట్నం హైదరాబాద్ హైవే పక్కన శ్రీ వీరాంజనేయ మినీ ట్రక్ ఆటో వర్కర్స్ యూనియన్ మంగళవారం సిఐటియు పాక వద్ద ఘనంగా నిర్వహించారు. శ్రీ వీరాంజనేయ మినీ ట్రక్ ఆటో వర్కర్స్ యూనియన్ సిఐటియు ఉపాధ్యక్షులు చీర నాగరాజు సదస్సుకు అధ్యక్షత వహించారు.ఈ కార్యక్రమానికి ట్రాఫిక్ ఎస్ఐ లక్ష్మణరావు హాజరై మాట్లాడుతూ ట్రాఫిక్ నిబంధనలకు లోబడి డ్రైవింగ్ చేయాలని, అధిక లోడ్ రవాణా చేయొద్దని సూచించారు. తప్పనిసరిగా యూనిఫామ్ ఉపయోగించాలని, డ్రైవింగ్ లైసెన్స్ ఉండాలని తెలిపారు. కుటుంబ సభ్యులు మీ కోసం ఎదురు చూస్తూ ఉంటారని డ్రైవింగ్ చేసేటప్పుడు జాగ్రత్తలు పాటిస్తూ ఉండాలని కోరారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్‌సిహెచ్.శ్రీనివాస్ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ మినీ వ్యాన్ మోటార్ ట్రాన్స్‌పోర్ట్ యూనియన్ సర్వసభ్య సమావేశం నిర్వహించడం అభినందనీయమన్నారు. గ్రీన్ టాక్స్, లేబర్ సెస్, ట్రాఫిక్ నిబంధనల అతిక్రమణ పేరుతో అధిక జరిమానాలు వేయొద్దని, కిరాయిలు రాక రవాణా

మాట్లాడుతున్న ట్రాఫిక్ ఎస్ఐ లక్ష్మణరావు

కుదేలవుతుందని పెరిగిన పెట్రోల్ డీజిల్ ధరలు తగ్గించకపోవడం వల్ల ఆ భారం రవాణా రంగంపై తీవ్రంగా ఉందని అన్నారు. చాలామంది నిరుద్యోగ యువత తమ కాళ్ళ మీద జీవనోపాధి కోసం రవాణా రంగాన్ని ఎంచుకుంటున్నారని వారికి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు గుర్తింపు కార్డులు, వెహికల్స్ కొనుక్కునేందుకు సబ్సిడీతో కూడిన రుణాలిచ్చి ప్రోత్సహించాలన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు ఇబ్రహీంపట్నం మండల కార్యదర్శి ఎం.మహేష్, శ్రీ వీరాంజనేయ మినీ ట్రక్ ఆటో వర్కర్స్ సిఐటియు ప్రెసిడెంట్ నడకుదిటి సురేష్ వర్మ, నాయకులు రాము శివ, తిరువూరు ప్రకాష్, రాజమండ్రి వెంకటేశ్వరరావు, పెనుగంచిప్రోలు అశోక్, నందిగామ అంజిబాబు తదితరులు పాల్గొన్నారు.

రేషన్ వ్యాన్ల నిలుపుదల నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలి : సిపిఎం

ప్రజాశక్తి - వన్‌టౌన్ : రేషన్ పంపిణీ డోర్ డెలివరీ చేస్తున్న వాహనాలను జూన్ 1 నుంచి నిలుపుదల చేస్తున్నట్లు పౌరసరఫరాల శాఖ మంత్రి ప్రకటించారు. విజయవాడ కొండ ప్రాంతాల ప్రజలకు రేషన్ డిపోలో దూరంగా ఉన్న ప్రజలకు ఈ వెహికల్స్ ఉపయోగకరంగా ఉంటున్నాయని తెలిపారు. రేషన్ డిపోలో కూడా సరుకులు తెచ్చుకునే వెసులుబాటుని వినియోగదారులకు కల్పించి తదుపరి వెహికల్స్ వినియోగానికి ఎక్కువ మంది వినియోగించుకోకపోతే అప్పుడు ప్రభుత్వం ఆలోచన చేయాలి కానీ ప్రజాభిప్రాయం తీసుకోకుండా ఉన్నపళంగా రేషన్ వెహికల్ రద్దు చేయడం సమంజసం కాదని సిపిఎం పశ్చిమ నగర కార్యదర్శి, ఫ్లోర్ లీడర్ బోయి సత్యబాబు మంగళవారం తెలిపారు. రేషన్ సరఫరాలో నాణ్యమైన బియ్యం కందిపప్పు, పామాయిల్ వంటి సరుకులు పంపిణీ చేయాలని కోరారు. స్థానిక ప్రజలు భాష , కొండ లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

ప్రజాభిప్రాయాన్ని తెలుసుకుంటున్న సత్యబాబు

ప్రజాశక్తి
ప్రతి అక్షరం... ప్రజల పక్షం

పుట్టినరోజు, వివాహ వేడుక, పదవీ విరమణ, జయంతి, వర్ధంతి, శ్రద్ధాంజలి మరియు లీగల్ మొదలగు అన్నిరకాల ప్రకటనలకై...

మీ బంధు మిత్రులకు తక్కువ సమయంలో సమాచారం తెలపాలంటే తక్కువ ఖర్చుతో ప్రకటనలకై మీ సమీపంలోని ప్రజాశక్తి కార్యాలయంలో గానీ లేదా క్రింది నెంబర్‌కు గానీ సంప్రదించగలరు.
సెల్ నెం: 94900 99530, 94900 99218

విజ్ఞప్తి
స్థానిక వార్తలతో పాటు, జాతీయ, అంతర్జాతీయ వార్తలు, విశ్లేషణ సమాహారం... ప్రజాశక్తి. చందా దారులుగా చేరండి.
94900 99218, 9490099530 నెంబర్లను సంప్రదించండి.